# Telugu Jyothi

**A Literary Magazine from The Telugu Fine Arts Society**

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత పత్రిక

http://www.tfasnj.org | January - February 2017 | http://www.telugujyothi.com





## తెలుగు జ్యోతి పాఠకులకు

## నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు !!


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 34 సంచిక: 1

**జనవరి – ఫిబ్రవరి** 2017



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or editor@telugujyothi.com

**Associate Editors: Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**; Madhu Rachakulla** Web,Content, Special Projects**; Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకు, తెలుగు కళా సమితి సభ్యులకు మా నూతన సంవత్సర శుభాకాంక్షలు. కాలగతి అనేకమార్పులని తెస్తుంది. దానితో కొత్త అనుభవాల్ని, సవాళ్ళని కూడా. ఇంగ్లీషు మోజులో తెలుగుభాషని నిర్లక్ష్యం చేస్తున్నారన్న విషయం పక్కనపెడితే, ఫేస్-బుక్కు, ట్విట్టర్ల మోజులో మన యువత సరైన ఇంగ్లీషు కూడా మర్చిపోతున్నారన్న కఠోరసత్యం ఆవిష్కృతమవుతోంది. హౌ ఆర్ యు అనడానికి hru, లాఫింగ్ అవుట్ లౌడ్ అనడా నికి LOL వగైరా. ఇంటర్నెట్లో పెద్ద లిస్టే వుంది. అయితే ఈ షార్ట్ కట్ ఉపయోగం వెర్రి తలలు వేస్తోంది. ఈ 'పిచ్చిఇంగ్లీష్' పరీక్షల్లో వ్రాస్తే సున్నా పెడతామని ఉపాధ్యాయులు హెచ్చరించేదాకా పరిస్థితి వచ్చిందంటే ఆలోచించండి. పక్క పక్కన కూర్చునికూడా పేస్-బుక్కు మెసేజీ లతో మాట్లాడుకోవడం, మేడపైన వున్న పిల్లల్ని భోజనాలకి రమ్మని టెక్స్ట మెసేజీలు ఇవ్వడం, శుభకార్యాలకి స్వయంగా పిలవడం మానేసి 'ఈ-వైట్లు' పంపడం లాంటి వన్నీ టెక్నాలజీ ని 'ఫుల్లు' గా వాడేసుకోవడమని మనం అనుకుంటే ఆత్మవంచనే అవుతుంది. గ్లోబలైజేషన్ మార్కెట్లు దాటి వంటిళ్ళలోకీ, ఇంట్లోకీ వచ్చేసి పెడధోరణులు పట్టిన వివాహవ్యవస్థకీ దారితీసినట్లే, మితిమీరిన ఈ-టెక్నాలజీ వాడకం ఎప్పుడో మనకొంప ముంచుతుంది. "మాతృవత్ పరదారేషు" అని ప్రవచించిన భరత భూమిలోనే "నిర్భయ" చట్టాల్ని తేవడం మితిమీరిన ఆధునికతకి సంకేతం. మనం తగు జాగ్రత్తలో వుండడం మంచిది. ఈ సంచిక విషయానికి వస్తే గత స్మృతుల్ని నెమరేసే ప్రయత్నం "రంగ మహల్ రహస్యం". జోక్ బాక్స్ రచన ప్రసిద్ధ రచయిత జ్యేష్ట గారి రచన. మీకు నచ్చుతాయని ఆశిస్తున్నాం.మీలో చాలామంది సంక్రాంతి సంబరాల కి వెళ్లి వుంటారు. ఈ సంబరాల పై నివేదిక రాచకుళ్ళ మధు గారి రచన. ఇంకా త్రిమూర్తి దినోత్సవంపై చి. గుమ్మడి మేగన రచన, సంక్రాంతి సంబరాలపై చి. కోమరాసు ధృతి అభిప్రాయం ఈ సంచికలో చూడచ్చు. మన తెలుగు చిన్నారి. అంబటి ప్రణతి రచన "శ్రీ త్యాగరాజ స్వామి". మీరు యధావిదిగా మీ అభిప్రాయాల్ని "మౌన వ్యాఖ్య" గా తెలిపినా ఈ సంచికని చదివి ఆనందిస్తారని ఆశిస్తూ ... భవదీయుడు దివాకర్

## విషయసూచిక


| | | |
|---|---|---|
| మామాట | | 3 |
| అధ్యక్షులవారి సందేశం | | 4 |
| Trimurthi Day | Megana Gummadi | 4 |
| ఒక మంచి మాట | "తెలుగు జ్యోతి" | 6 |
| జోక్ బాక్స్ | జ్యేష్ట | 9 |
| రంగ మహల్ రహస్యం | డా. సూర్య ప్రకాష్ | 13 |
| నాకు నచ్చిన పద్యం | శ్రీమత్ కాశీనాథుని రాధ | 15 |
| వినోద యాత్రలు | శ్రీమతి భావరాజు భారతి | 18 |
| పులి వేట | శ్రీ రఘునాథ రావు | 21 |
| శ్రీ త్యాగరాజ స్వామి | అంబటి ప్రణటి | 24 |
| Sankranthi Celebrations | Dhruti Komarasu | 25 |
| రోషన్ లాల్ | | 27 |
| అస్పరాబాసం | శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ | 28 |
| సంక్రాంతి సంబరాలు - నివేదిక | మధు రాచకుళ్ళ | 31 |
| తైల వర్ణ (వి)చిత్రం | డా. కలశపూడి శ్రీనివాసరావు | 33 |
| శ్రీరామకృష్ణ మఠం | శ్రీమతి మనోహర బోగ | 34 |
| సన్నిపాతం | శ్రీమతి పాలపర్తి ఇంద్రాణి | 36 |
| పుష్ప ప్రవాళం | డా. వైదేహి శశిధర్ | 36 |
| అదిగో పులి | శ్రీనివాస ఫణి కుమార్ డొక్కా | 37 |


కవర్ పేజీ : "**సంక్రాంతి ముగ్గుల పోటీ దారులు**"


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family Members, Supporters and Donars:

Wish you all a very Happy New Year 2017 and Sankranti Greetings!!! We had our TFAS Sankranti Celebrations on January 29th, 2017 at the Bridgewater Temple Community Center. Our Sankranti event mainly youth event. This year also lot of youth volunteers came forward participated and executed the event under our executive committee direction and made the event a grand success.

During our Sankranti program we had a special tribute segment dedicated to Late Dr. Sri. Mangalampalli Bala Muralikrishna. In this segment various kids performed and sang compositions of Dr. Mangalampalli Bala Murali Krishna. Every one thoroughly enjoyed this segment. Over 150 kids and 300 adults participated in a variety of Sankranti programs throughout the day. My Team organized various competitions like Telugu speaking, Telugu poem, Rangoli, Bommala Koluvu, Vantakaalu, Posters and many more during this Sankranti event. Special thanks to all the youth Volunteers, Youth Chair- Renu Tadepalli and my TFAS executive committee who worked hard making this event very successful.

We are having our Trimurthy Day Celebrations combined with Hindu Temple Cultural Society on March 19th, 2017 at Bridgewater Temple Community Center. Please come and join us to celebrate Trimurthy Day.

We are also working and planning our TFAS Ugadi celebrations on April 23rd, 2017 at Sun Center, Trenton. This year our Ugadi Celebrations includes SP Balasubramanyam's live Orchestra.

I am looking forward to seeing you all at our Ugadi Celebrations and SPB50 Show. Please visit www.tfas.net for further updates. Looking forward for your participation and support. Once Again, Thank you for your continued support making TFAS a Great Local Telugu Organization in NJ.

Guru Alampalli
President TFAS
president@tfas.net

**Trimurthi Day**


Megana Gummadi, NJ

Trimurthi day is a carnatic music festival named after, Syama Sastri, Saint Tyagaraja and Muthuswami Dikshitar who were great composers of Carnatic music. The Trimurthy day started with a small Puja (Invocation of god), which was performed by a Hindu Priest from the temple. As per Hindu tradition, every auspicious program starts with a song on Ganesha and thus "Vathap Ganipathim" Keertana was performed by a group of singers followed by other keertanas.

After the Keertana singing concluded, there were few performances by few individuals with their ensemble troupe of Violinists and Mridangam players which was then followed by Group singing. The audience were enthralled and mesmerized by the talent of each of the artists performing on the stage. It was very nice to see that some kids as old as 5 years were part of the Group singing and I am sure it must have been a proud day for their parents to see their kids on the stage.

While the auditorium at the Venkateswara Temple reverberated with the songs and Keertanas, some of the singing members who were waiting for their turn on the stage, looked-for some food. TFAS Volunteers readily took care of it by providing and serving food to the people who needed it. The Trimurthy day concluded with recognizing artists, presenting awards and a Vote of Thanks by the TFAS committee.

:



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

# మంచిమాట

*ఉ. ఆపదలందు ధైర్యగుణ, మంచిత సంపదలందు దాల్మియున్,*
*భూప సభాంతరాళమున పుష్కలవాక్చతురత్వ, మాజి బా*
*హాపటు శక్తియున్, యశము నం దనురక్తియు, విద్యయందు వాం*
*ఛాపరివృద్ధి యున్, బ్రకృతి సిద్ధ గుణంబులు సజ్జనాళికిన్.*
*– ఏనుగు లక్ష్మణకవి (సుభాషిత రత్నావళి)*

*శ్లో. విపది ధైర్య మధాభ్యు దయే క్షమా*
*సదసి వాక్పటుతా యుధి విక్రమః*
*యశసి చా భిరతి ర్వ్యసనం శ్రుతౌ*
*ప్రకృతి సిద్ధ మిదం హి మహాత్మనామ్.*
*– భర్తృహరి సుభాషితం (సుభాషిత త్రిశతి)*

మంచి మాటలు ఎన్ని చెప్పుకున్నా నష్టంలేదు కదా అందుకని ఈ మారు భర్తృహరి చెప్పిన మరో మంచిమాటగురించి మాటాడుకుందాం. ఇంతకుముందే ఒప్పందం చేసేసుకున్నాంకదా పద్యం చూసి పరుగెత్తడం, శ్లోకాన్ని చూసి శోకించడంలాంటివి చేయకూడదు అని. కనుక కంగారు పడకుండా కూర్చుని పైనున్న ఏనుగు లక్ష్మణ కవి గారి అనువాద పద్యాన్నో, లేక భర్తృహరి చెప్పి న శ్లోకాన్నో, ఓపిక ఉంటే రెండిటినీ కూడానో చదివేసుకోండి. హమ్మయ్య ఇక ముందుకి వెళదామా?

పైన చెప్పిన పద్యానికీ, శ్లోకానికీ కలిపి జాయింటుగా అర్థం ఇది.

ఆపదలు లేదా కష్టాలు వచ్చినప్పుడు ధైర్యం గుణము, గొప్పగా సంపదలు గలిగి ఉన్నత దశలో ఉన్నప్పుడు ఓర్పు, నమ్ర త, సభలలో మంచి వాక్చాతుర్యము, యుద్ధంలో బాహుబలము, పేరుప్రతిష్టలు సంపాదించుకోవడంలో కోరిక, అభిమానము, విద్య ను నేర్చుకోవడం అంటే కొత్తవిషయాలను అభ్యసించడంలో శ్రద్ధా సక్తులు అనేవి మంచివారికి లేదా ఉత్తములకి సహజసిద్ధమైన లక్షణాలు లేదా గుణాలు.

మహాభారతంలో ధర్మరాజు అన్నగా, కుటుంబపెద్దగా, ఒక్క తాటి మీద నడిచిన పాండవులు దీనికి చక్కని ఉదాహరణ. వీళ్ళ కథ మాత్రం మనకి తెలియనిదా. అయినా ఉత్తముల చరిత్ర లు ఎన్నిమార్లు నెమరువేసుకున్నా దానివల్ల అంతోయింతో లాభమే కాని నష్టం ఏమాత్రం ఉండదు. అందుకని చెప్పేసుకుందాం. పై సుభాషితంలో చెప్పిన '**ఆపదలందు ధైర్యగుణం**' పాండవులకి ఎప్పుడూ ఉంది. అసుయాపరులైన కౌరవులు బాల్యంలో భీముడికి విషాహారం పెట్టటం, తాళ్ళతో కట్టి మడుగులో పడెయ్యడంతో మొదలయిన వారి కష్టాలు, లాక్షాగృహంలో సజీవ దహనం చేయ డానికి సిద్ధపడడం వరకు వెళ్ళింది. అక్కడితో ఆగిపోయాయా అంటే లేదే. రాకుమారులై ఉండి కూడా ఏకచక్రపురంలో బిచ్చ మెత్తారు. మాయాద్యూతంలో సమస్తమూ కోల్పోయారు. ద్రౌపది నిండు సభలో అవమానం పొందింది. పన్నెండేళ్ళు అరణ్య వాసం చేశారు. అజ్ఞాతవాసంలో మళ్ళీ కీచకుని వలన కష్టపడ్డారు. అజ్ఞాత వాసభంగాన్ని వెంట్రుకవాసిలో తప్పించుకున్నారు. అయినా ఎన్నడూ తమ ధైర్యాన్ని కోల్పోలేదు. ఇంతటి కష్టాలను కూడా గుండె దిటవుతో ఎదుర్కొని ముందుకు వెళ్ళారు.

రెండవది **అంచిత సంపదలందు తాల్మి**. సంపదలు వచ్చి నప్పుడు నమ్రత, ఓర్పు ఉండడం. ద్రౌపది స్వయంవరం తరువాత పాండవులు బ్రతికి ఉన్నారని తెలిసి ధృతరాష్ట్రుడు వారిని పిలిపిం చి, " సర్వలోక కర్మ సాక్షి, యీ కృష్ణుండు సాక్షి గాగ మీకు సకల వృద్ధ రాజులొద్ద అర్ధరాజ్యామిచ్చితి పాండురాజ విభవమెల్ల రమణ గొనుడు" అని వారికి అర్ధరాజ్యం ఇచ్చి ఖాండవప్రస్తపురానికి పం పుతాడు. అక్కడినుంచి దిగ్విజయ యాత్రలు చేసి, రాజులని జ యించి, రాజసూయ యాగం చేస్తారు. ఆనాటి వారి సంపదలని, ఇంద్రప్రస్థపుర వైభవాన్ని చూసి రారాజైన దుర్యోధనుడికే అసూయ పుడుతుంది. కాని తమకు సంపదలు కుప్పలుతిప్పలుగా వచ్చి పడి నా పాండవులుమాత్రం సాదరంగా బంధుమిత్రులని ఆదరిం చా రు. గురువులను పెద్దలను సత్కరించారు. బ్రాహ్మణులను సన్మా నించారు. వారి ఔన్నత్యానికి కృష్ణుడి కృప, పెద్దల ఆశీర్వచనమే కారణం అనుకున్నారు.

'**భూపసభాంతరాళమున పుష్కల వాక్చతురత్వము**'. సభ లలో చక్కటి వాక్చాతుర్యం. నలుగురిలో సాలోచనగా, సభ్యంగా, బుద్ధికుశలతతో మాట్లాడడం అన్నది చాలా ముఖ్యం అయింది. ఈ విషయాన్ని ధర్మరాజు తు.చ. తప్పకుండా పాటించాడు. రాజ

సూయయాగం తరవాత జరిగిన సభలో శిశుపాల వధకు ముందు, అజ్ఞాత వాసం చేసేటప్పుడు విరాటరాజు కొలువులో ఈ విషయం చాలా సార్లు ఋజువైంది. ద్రుపదుని సభలో ఉండగా అతని పురోహితుని దూతగా కౌరవుల వద్దకి పంపే ముందుకూడా ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. విరాటరాజుమందిరంలో ఉత్తర గోగ్రహణానికి ముందు ఉత్తరుడితో జరిగిన సంభాషణలలో సైరంధ్రి గా ఉన్న ద్రౌపది, బృహన్నలగా ఉన్న అర్జునుడు తమ చాకచక్యాన్ని చూపించారు.

తరువాతిది '**ఆజిన్ బాహాపటుశక్తి**'. పాండవులకి ఉన్న మహత్తరమైన సంపదల్లో ఇదొకటి. వీరు ఐదుగురు వీరాధివీరులు. బకాసురుడిని, హిడింబాసురుడిని, కీచకుడిని సంహరించిన మహావీరుడు భీముడైతే, ఉత్తరగోగ్రహణం నాడు కౌరవసైన్యాన్ని అంతా అసహాయ శూరుడై ఓడించి, ఇంద్రుడితోనే కాదు సాక్షాత్తూ ఆ ఫాలాక్షునితోనే తలపడిన ధీరుడు అర్జునుడు. రాజసూయానికి ముందు దక్షిణ దిగ్విజయయాత్ర చేసిన వాడు సహదేవుడు. పశ్చిమ దిగ్విజయ యాత్ర చేసిన వాడు నకులుడు. ద్రుపదుడిని బంధించి గురుదక్షిణగా తీసుకురావడం, గంధర్వరాజు పాశాల నుంచి దుర్యోధనుడిని బంధవిముక్తుడిని చేసిన భీమార్జునుల పరాక్రమం ప్రఖ్యాతాలే కదా.

'**యశమునందనురక్తి**'. అంటే కీర్తిప్రతిష్టలు సంపాదించుకోవడంలో ఆసక్తి, అభిరుచి ఉండడం. కుమార అస్త్ర విద్యా ప్రదర్శనం నాటి నుంచి తమ పేరును పెంపొందిచుకోవాలన్న ఆకాంక్ష వీరికి ఉంది. బ్రాహ్మ వేషాలలో ఉండి కూడా ద్రౌపది స్వయంవరం నాడు అర్జునుడు మత్స్యయంత్రాన్ని కొడతాడు, అడ్డువచ్చిన వీరులతో పోరాడుతాడు. అంతేకాదు బ్రాహ్మణులకు ఆశ్రయం ఇవ్వడం, ఆదుకోవడం వారికి ఎప్పుడూ ఉన్న లక్షణమే.

ఇక చివరిది '**విద్యయందు వాంఛాపరివృద్ధి**'. అంటే విద్యలని, జ్ఞానాన్నిసంపాదించడంలో శ్రద్ధాసక్తులు కలిగి ఉండడం. ద్రోణాచార్యుని వద్ద విద్యాభ్యాసంతో మొదలైంది వారి సముపార్జనాసక్తి. ఆనాడే చీకటిలో ధనుర్విద్యని అభ్యాసం చేసిన వాడు సవ్యసాచి. అరణ్యవాసంలో అర్జునుడు పరమేశ్వరుడిని ప్రసన్నుడిని చేసుకుని పాశుపతాస్త్రాన్ని పొందాడు. అరణ్యవాసకాలంలో పాండవులు నిరంతరం శ్రీ కృష్ణుడు, మార్కండేయుడు, నారదుడు మొదలైన మహాత్ముల వద్దనుండి సకల ధర్మాలని తెలుసు కుంటూ జీవితాన్ని సంపన్నం చేసుకున్నారు.

ఇవన్నీ వారు ఒకరు చెబితే చేసినవి కాదు. జన్మతః వచ్చిన గుణాలు. ఈ సద్గుణాలవల్లే పాండవులు జీవితాన్ని మంచి మార్గంలో నడుపుకుని చివరికి విజయాన్ని సాధించారు.

మహాత్ములకు సహజంగా ఉన్న ఈ గుణాలు సామాన్య జనులకి ప్రయత్నం కొద్దీ అలవడే అవకాశం ఉంది. ఇవి అసలు అందుబాటులో లేనివి మాత్రం కావు. ఒక్క యుద్ధాలు తప్పించి తక్కినవి అన్నీ ఈనాడు ఉన్నాయి. నిజానికి అవి కూడా సమస్యలతో యుద్ధం చెయ్యడం అనే అర్థంలో ఉన్నాయి కూడా. ఏ కష్టం వచ్చినా ప్రపంచంలో మనకొక్కరికే అలాంటి బాధలొచ్చాయని మనసునిండా వ్యతిరేకభావాలని నింపుకోవడం, అన్నీ కలిసి వచ్చినప్పుడు మనంతటి వారు లేరనుకోవడం, తీరుతెన్నులు లేకుండా మాట్లాడటం, చుట్టూఉన్న సమస్యలు మనకి సంబంధించినవి కావు అనుకుని నిర్లిప్తతతో ఉండడం, అంతా మనకే తెలుసుఅన్న అహంకారంతో కొన్ని సార్లు కొత్త ఆలోచనలని, కొత్త విషయాలని దూరంగా ఉంచడం లాంటివి ఎక్కువ శాతంలో మనుషుల్లో ఉండటమే సహజం. అయినా తాము ఎదగడం, మంచి మార్గంకేసి నడవడం అనేవి ఉదాహరణగా కనబడుతున్న వారి దగ్గర నేర్చుకునే ప్రయత్నం అనేవి మానవులందరు చేయదగినవి, చేయవలసినవి.

## షూట్

ఆ భార్యా భర్తలిద్దరూ ఆఫ్రికన్ సఫారీని సందర్శిస్తున్నారు. భార్య మీదకి హఠాత్తుగా దాడి చేసింది. "షూట్ చెయ్యి ! షూట్ చెయ్యి !1 అంటూ భార్య ఒకటే గోల చెయ్యసాగింది. దానికి భర్త ఇలా జవాబిచ్చాడు "తొందర పడకు. చెయ్యడానికే ప్రయత్నిస్తున్నా! బాటరీ చేంజ్ చేస్తున్నాను .. ఉండు !

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance**

**High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

# జోక్ బాక్స్

జ్యేష్ఠ

రోజూ మందు కొట్టగలిగినవాడు మందు భాగ్యుడు. ఆ స్తోమత లేని వాడు మంద భాగ్యుడు. హె హె హె "అని నవ్వాడు సాయిరాం. వాడెప్పుడూ జోక్స్ వేస్తూనే వుంటాడు కానీ మద్య సానిధ్యంలోనే పరిపూర్ణత్వం. వాడి చమక్కులకి సీసాలు బద్దలవుతాయి. "అదే మరోలా చెప్పాలంటే ఎంత కర్కోటకుడి హృదయమైనా బాటిల్ సాయంతో స్నేహపు బాటలు వేస్తుంది" అన్నాడు ఇస్మాయిల్. "మందు లేని దేవుడు మనిషికెందుకో మం దిచ్చాడు" అని రాగయుక్తంగా ఆత్రేయ పాటకి పేరడీ కట్టాడు బుజ్జి.

తన ఇంట్లో ఈ పార్టీ (సాయిరాం మాటల్లో హవుస్ హోర్మిం గ్ పార్టీ) ఎరంజ్ చేసిన బుచ్చిరాజు మాత్రం సీలు తియ్యని విస్కీ సీసాలా నిశ్చలంగా కూర్చున్నాడు.

"ఎవరెన్ని జోకులేసినా నన్నంటవు" అన్నట్లు డిమ్ గా చూస్తూ మధ్య మధ్య వంటింట్లోకెళ్ళి ఐస్ క్యూబులు, చిప్స్ వగైరా లు తెచ్చి పడేస్తున్నాడు. అదేదో యోగసాధన అన్నట్లు గంభీరంగా మొహం పెట్టి తన గ్లాస్ ఖాళీ చేస్తున్నాడు. మూడు పెగ్గులు దాటి మూడ్స్ లో కొచ్చింది పార్టీ.

"నవ్వని వా డజ్ఞుండగు
నవ్వినవో నాపరాతి మొహాలు సైతం
పువ్వులవలె ఫుల్ ఫిల్ ఐ
ఫుల్ బాటిల్ పగిది పాడు కదరా సుమతీ"

అని పద్యం కట్టాడు గోవిందరావు.

"వాడసలే కుకవి, మందు సందులో కుక్క మొరిగాడంటే కరిచినట్లే. నవ్వరా బుచ్చి శ్రేష్టీ! ఇప్పుడైనా నవ్వక తప్పదు" అని బుచ్చిరాజుని బతిమాలాను నేను.

"నేన్నవ్వను" అని వాడి తరపున ప్లేబాక్ చెప్పాడు బుజ్జి.

బుచ్చిరాజు నవ్వలేదు. నిశ్శబ్దంగా గ్లాసులు నింపుతు న్నాడు. ఎందుకో నా నిషా నిమిషాల్లో దిగిపోయింది. బుచ్చిరాజు నా బాల్య స్నేహితుడు – మందు పేరు వినని రోజుల్నించీ.

చిన్నప్పుడు బుచ్చిరాజు నా అభిమాన కవి. ఎప్పుడూ కవిత్వం ఆలోచిస్తూ కవిత్వమే మాట్లాడుతూ అందర్నీ అటు లాగే సేవాడు. కాలేజీ రోజుల్లో రాయడమూ మొదలెట్టాడు. తరవాత వాడికి మంచి జాబ్ దొరికింది. అంతకంటే మంచి పెళ్ళాం కూడా దొరికింది. ఆమె పేరు సుందరమ్మ (పెళ్ళి శుభలేఖల్లో 'కవిత' అని వేశారు. అది వేరే సంగతి).

ఆ తర్వాత ఉద్యోగాలు వాణ్ణి ఓ వేపూ, నన్నో వేపూ విసిరే శాయి. అయిదారేళ్ళ తర్వాత మళ్ళీ ఈ ఊళ్ళోచేరాం. నాలుగు నెల ల్లో పదమూడు పార్టీలు గడిచాయి. ఇన్నాళ్ళలోనూ వాడు నవ్వగా చూడాలనే నా ముచ్చట తీరలేదు. బుచ్చిరాజుది చాలా తిరుగు బోతు జాబ్. మరేం లేదు కంపెనీ కారులో హాయిగా తిరగచ్చు. తరచూ మాఇంటికి వస్తుండేవాడు. పార్టీలకు తీసుకెళ్ళేవాడు. కవి త, గిరిజ (మా ఆవిడ) చాలా ఫ్రండ్సై పోయారు.

ఓ రోజు వాడి కూతురి పుట్టిన రోజుని భోజనానికి వెళ్ళి వస్తుంటే "మీ ఫ్రండేమిటి కుహనా విప్లవ కవిలా గ్రిమ్ గా ఉంటాడు. ఎప్పుడూ నవ్వడేం? కాశీలో వదిలేసాడా" అంది గిరిజ.

నేను ఏం చెప్పాలో తెలీక 'హు" అన్నాను.

"పెద్ద పెద్ద ఆఫీసర్లకి, ముఖ్యంగా ఐ.పి.ఎస్. వాళ్లకి ఎక్కడ నవ్వాలో, ఎంత నవ్వాలో గవర్నమెంటు రూల్సుంటాయట నిజమే నా' అంది మోచేత్తో నా పక్కని పొడిచి.

"కవితగార్ని అడక్కపోయావా"

"ఇంకా నయం. మీరే చెప్పడం లేదు ఆవిడ చెబుతుందా"

"మగవాళ్ళంతా ఒక వర్గమని కదూ నీ ఉడుకు! అయితే చెప్తా విను. ఈ వర్గసమాజంలో ఆర్థికసంక్షోభంలో సామాజికస్పృహ ఉన్నవాళ్ళు నవ్వకూడదట. ఈ దోపిడీ వ్యవస్థ మారే దాకా అంతే అన్నాడు బుచ్చి" అన్నాను సగం సీరియస్ గా, సగం జోక్ గా.

"ఏడిసార్లెండీ ! ఈ దోపిడీ వ్యవస్థలో కంపెనీఖర్చు మీద కార్లో ఉరేగచ్చు. గంగా ప్రవాహంలా విస్కీ తాగచ్చునవ్వడం

మాత్రం నిషేధం. పాపం అతగాణ్ణి చేసుకుని ఏం వేగుతోందో ఆ అమ్మాయి. అతని హోదా, అందం చూసి ఏం కలలు కందో పాపం! అన్నీ ఇగిరిపోయాయి" గిరిజ గొంతు రుద్ధమైంది.

ఈ హటాత్పరిణామానికి నేను ఉలిక్కి పడ్డాను. రిక్షావాలా కూడా వెనక్కి తిరిగి ఓదార్పుగా ఓ చూపు విసిరి స్పీడు పెంచాడు. ఆ రాత్రి నాకు చాలా సేపు నిద్ర పట్టలేదు.

కవిత సమస్య ఏమిటో. తెల్లని రంగు, సన్నని నడుము, వైన్ గ్లాస్ మొహం. ఎప్పుడూ ఆశ్చర్యంగా చూస్తున్నట్లు విప్పారిన కళ్ళు.

"కళ్ళజోడు పెట్టుకుంటే నప్పదట" ఉతికి ఆరేసిన దుప్పట్లు చంకన పెట్టుకుని వస్తూ అంది గిరిజ.

"ఎవరు"

"మీ ఫ్రెండు గారి పెళ్ళాం"

"అయితే శాస్త్రిగారి దగ్గరకు తీసుకెళ్ళు. ఆయన కళ్ళని బాగుచేసే ఎక్సర్సైజు లేవో నేర్పుతున్నారట. నవ్వడం నేర్పే ఎక్సర్ సైజులు కూడా నేర్పుతారేమో. బుచ్చిగాణ్ణి కూడా బాగు చేయ చ్చు."ఆ తర్వాత మూడో రోజుననుకుంటాను బుచ్చిరాజు కారులో ఇంటికొచ్చిన గిరిజ చేతిలో ఓ పుస్తకం ఉంది. దాన్ని నా వొళ్ళో పడేసి కుర్చీలో కూర్చుందామె.

నేను చదువుతున్న పేపర్లోంచి తొంగి చూసి "ఏమిటా బుక్కు 'బెటర్ నైట్ విథౌట్ గ్లాసెస్ కదూ" గ్లాసెస్ అంటే మందు గ్లాసులు తాగక్కర్లేకుండానే మెరుగైన రాత్రి అని అర్థం! బాగుంది ఇదెక్కడ దొరికింది నీకు?" అన్నాను జోక్ గా.

'అయితే మీ కళ్ళు పరీక్ష చేయించుకోండి. బెటర్ నైట్ కాదు స్వామీ బెటర్ సైట్. అంటే చూపు. కళ్ళజోడు లేకుండా మెరు గవుతుందట. శాస్త్రిగారు ఇచ్చారు. కవితతో పాటు నాకూనూ"

"నీకెందుకు మధ్యని"

"మీకిమ్మని. మీకు దృష్టి దోషం ఉందిట. జ్వరానికి మందు కావా లన్నా సారాయి గుర్తొస్తుందిట మీకు. మీ మగాళ్ళంతా ఆడవాళ్ళని కేవలం ఆటబొమ్మలా చూస్తారని. అదీ అసలు దృష్టి లోపం" అని ఓ చురక వేసింది మా ఆవిడ.

"తప్పేముంది! మహాకవి పర్మిషన్ ఉంది ఈ దృష్టికి. 'అందాల బొమ్మతో ఆటాడవా' అనే పాట ఆయనే రాశారు" వినకుం డా గిరజ ఇట్లోకి పారిపోయినా నేను పాట ఆపలేదు. "అందాల బొమ్మతో ఆటాడవా / పసందైన ఈ రేయి నీదోయి స్వామీ/ కనులు చేపలై గంతులు వేసే / మనసు తోటలో మల్లెలు పూసే..." శ్రీ శ్రీ గారి శృంగార కవిత.

"ఈ కవితకు ఇజాల కళ్ళజోడు నప్పదు. వస్తువులు అప్పుడప్పుడు పగలూ, రాత్రీ ఎందుకు? సూర్యుడివి సెగలు, చంద్రుడివి పగలు. అన్నం పెట్టే సూర్యుడు విందు, అందం పెట్టే చంద్రుడు మందు" ఇవన్నీ వినడానికి గిరిజ లేదు కనుక ఇదే బాణీలోగట్టిగా ఆలోచించాను.

"ఎక్సర్ సైజుట. గాడిద గుడ్డు." అన్నాడు బుచ్చిరాజు. ఆ రోజు మిగతా ఫ్రెండ్స్ (వాళ్ళ లివర్ పుణ్యమా అని) గైరు హాజరు, మేం ఇద్దరమే కూర్చుని తాగుతున్నాం.

"హేవిటీ అంటున్నావు" మత్తు నటించాను అలాగైనా వాణ్ణి నవ్వించాలని. వాడా నా ఎత్తులకి లొంగేది! ఏ మాత్రమూ లొంగలేదు. ఎంత క్రైసిస్ వచ్చినా తోణకడు, బెణకడని వాడికి కంపెనీలో పెద్ద పేరుంది. అది ఊరికే వస్తుందా?

"పాదాలు అరడగు దూరంలో పెట్టి నిలుచోవాలి, నడుంపై భాగం కుడి నుంచి ఎడమకి, ఎడమనుంచి కుడికి గుండ్రంగా తిప్పాలి. చేతులు ఫ్రీగా వదిలేయాలి కవిత చేస్తోందిలే. అదో పిచ్చి. ఉదయం పావుగంట, సాయత్రం పావుగంట. ఆ తర్వాత పామింగ్. అరచేతుల్ని దొప్పలాచేసి కళ్ళనికప్పేలా పెట్టికూర్చోవాలి.స్టుపిడిటీ.

అలా చేస్తే కళ్ళ జబ్బులు పోతాయని ఆ శాస్త్రి గారి ఉవాచ"

కవిత కళ్ళకు చేసే కసరత్తు ఇది!

"మంచిదేగా" అన్నాను.

"నీకేం పైన కూర్చొని ఎన్నైనా చెప్పొచ్చు. నాకు అన్ని పనులకీ అడ్డే ఆవిడ వ్యాయామం. కాఫీ లేటు, భోజనం లేటు, సిని మాలకి టైం లేదు. రాత్రి తొమ్మిది కాకుండా గుర్రుకొట్టి నిద్దరోతోంది"

"ఇన్నాళ్ళూ నిద్ర పట్టేది కాదుగా!"

"మరి నాకు నిద్ర పట్టదుగా, ఆవిడ గుర్రు వింటూ! కృష్ణా రామా అనుకోవాలి అర్ధరాత్రి దాకా". అప్పుడు ఆరో పెగ్గు పూర్త య్యాక తన వైవాహిక జీవితంలోని కొన్ని చేదు విషయాల్ని మొద

# WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE.M/F/D/V

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

**The Company You Keep®**

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

టసారిగా ప్రస్తావించాడు వాడు. ఇంకెవరికీ చెప్పకూడదు వాటిని. నాకు డ్రింక్ గొంతు దిగలేదు. బుచ్చి మాటల ప్రకారం అన్ని పెళ్ళిళ్ళూ ఫేయిల్యూరే.

"నువ్వు కవివి కదురా, ఆమె కవిత! ప్రేమించి పెళ్ళాడేవ్ .....' అని నేనంటుటే,

"అదే పొరపాటు. ఫస్టు అండ్ లాస్ట్ మిస్టేక్. ఈ దేశంలో ఆడవాళ్ళకి ప్రేమ పొందే అర్హత లేదు. వట్టి జడ ప్రాణులు. వీనస్ విగ్రహానికి చేతుల్లేకుండా నిర్మించాడు — వాడు తెల్లవాడు కనుక. అదే మన శిల్పులైతే చేతులూ, కాళ్ళూ లేకుండా చిత్రించాలి హిందూ స్త్రీని......జడత్వం! ఏం వాంఛలు ఉండవు వీళ్ళకి"

నాకు నిషా పూర్తిగా దిగిపోయింది..

" మీ ఆవిడ చిన్నప్పుడు డాన్స్ నేర్చుకుందిట " అన్నాను.

"అదేం గుర్తు చేయకు బ్రదర్. కవితకిప్పుడు కాళ్ళు లేవనుకో!" వాడి ఏడుపు. నేను పైకే ఏడిచేసాను. మరో నాలుగు మందు పార్టీలు గడిచాక, ఓ రోజు మధ్యాన్నం ఫోన్ చేసాడు బుచ్చిరాజు. ముందు పోల్చుకోలేక పోయాను వాడి గొంతుని. సారా గ్లాసులో ఐస్ క్యూబ్ గలగలలా ఉంది.

"ఏమిటోయ్ విశేషం, ఫారిన్ సరుకేమైనా....."

"అదే అనుకో, కాని అది వేరు. నీలాటి వాళ్లకి దొరికే మందు కాదు లే. తప్పకుండా వస్తావుగా సెవెన్ థర్టీ షార్ప్. గిరిజ గార్ని, పిల్లల్నీ కూడా తీసుకురా!" అని ఫోన్ పెట్టేశాడు

వాడు. అంతసేపు ఉబికి వచ్చిన వాడి నవ్వు ఇంకా ఫోన్లో ప్రతి ధ్వనిస్తున్నట్లే ఉంది. ఆ సాయత్రం మా పిల్లలకి స్కూల్లో ఆటల పోటీ పెట్టారు. నేనూ, గిరిజా వెళ్ళాం. ఆటలు చూస్తున్నానే గాని మనసులో ఏదో మూల బుచ్చిరాజు, కవిత మెదులుతూ ఉన్నారు. ఫోనులోని వాడి నవ్వే ముసురుకుంటోంది తల చుట్టూ. పిల్లల మ్యూజికల్ చెయిర్స్ ఆట చూస్తుంటే కొత్త కళ్ళతో చూస్తున్నాననిపించింది. బుల్లి బుల్లి పాదాలను విసురుకుంటూ పొట్టి పొట్టి పరుగులు వాళ్ళ కదలికల్లో ఎందుకంత అందమో అంతుబట్టదు. ఆ నడకలోని అమాయకత్వమో జీవితం అంటే చలనమే కదోయ్ చెవలయ్యా– అని వేదాలు వెక్కిరిస్తూ చెపుతున్న మూగ సందేశమో ప్రాణ శక్తి సృష్టిలో అణువణువైనా అహిర్నిశలు చేస్తున్న లాస్యానికి మానవ రూపమో శంకరాభరణ రాగంలో మంజు భార్గవి పెదాల పదనిసలా రాజ్ కపూర్ సినిమాల్లోని శంకర్ జైకిషన్ ఎకార్డియన్ విరుపులా లేడి పిల్లల పరుగులా ఉడత అమాయకపు దోబూచులా ఏమిటి ఆ చిన్నారి పిల్లల సంకేతం.

ఆ తర్వాత అదే ఆటలో టీచర్లు పాల్గొన్నారు. కళ్ళజోళ్ళ వాళ్ళు, కాళ్ళ నొప్పుల వాళ్ళు, బొజ్జలున్న వాళ్ళు, తలలు నెరిసిన వాళ్ళు– పాట వస్తున్నంసేపూ గుండ్రంగా కుర్చీల పక్కని తిరుగుతుంటే అందరూ బాపూ బొమ్మలైపోయినట్లు అందరి వయసూ ఆరేళ్ళే అయినట్లు అందరి మనసులు జానకి పాటైనట్లు, అందరి ప్రాణం వెన్నెల వెలుగైనట్లు నాకు భరించలేనంత ఆనందంతో కళ్ళు తడిసిపోయాయి. కాళ్ళు నా వశం తప్పి నేల మీద డోలు వాయించాయి.

ఎలాగో కల పూర్తయింది. తరువాత మీటింగ్, ఉపన్యాసాలు, బహుమతి ప్రదానం, పిల్లలు ఇంకా ఎగురుతునేవున్నారు. వాళ్ళని బుచ్చిరాజు పంపిన కార్లోకి లాగడానికి తాతలు దిగొచ్చారు.

కారులో గిరిజతో చెప్పాను–"ఇవ్వాళ బుచ్చిగాడు నవ్వాడోయ్" "కల లాంటిదే. కాని నవ్వలేని నిజం కంటే నవ్వులున్న కలే

**AAA CHECKER**



**Airport taxi & Limo Service**

☎ **CALL (732) 486-5161; (732) 689-0161**

**WWW.AAACHECKER.COM**
**aaachecker@gmail.com**

**Pickup / drop-off to EWR, JFK and LaGuardia**

**(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)**

నయం. ఆ మాటకొస్తే కలలు మాత్రం నిజం కాదేమిటి. పాపం మీ ఫ్రెండుకేమైందో! మతి చలించలేదు కదా" జాలి నటించింది గిరిజ.

స్కూల్లో గంట క్రితం చూసిన 'మ్యూజికల్ చైర్స్' ఆట ఇంకా నా కళ్ళ వెనకాల తిరుగుతూనే వుంది. ఇంటి ముందు కారు ఆగగానే బుచ్చిరాజు పరుగెత్తుకొచ్చాడు. నవ్వుతూ సొట్టలు పడినా వాడి బుగ్గలు షాంపేను బుడగల్లా ఎగురుతున్నాయి.

"ఏమిట్రా నీకు పిచ్చెక్కిందా అంటోంది గిరి" అన్నాను.
"ఎవడి పిచ్చి వాడికానందం. ఒకరి ఆనందం మరొకరికి పిచ్చి. ఒరే! ఆ బెటర్ సైట్ శాస్త్రి గారు కూడా పార్టీకి వచ్చారీవేళ. వెధవ్వే షాలు వేసావంటే నీ కళ్ళజోడు లాగేసి నిన్నుకూడా డాన్స్ చేయ మంటారు జాగ్రత్త" అన్నాడు బుచ్చి.

"డాన్సేమిటి ఆయన కళ్ళ డాక్టరే కాకుండా డాన్స్ మాష్టారు కూడా నా?" అన్నాను.

"తర్వాత...." అన్నాడు వాడు. అందరం పార్టీ గదిలో చేరాం. నిలయ విద్వాంసులందరితో పాటు గజం బద్ద మింగేసిన ట్లు కూర్చున్న శాస్త్రీజీ కూడా కనిపించారు. గ్లాసులు, సీసాలు గల గలా వచ్చేస్తున్నాయి. ఎప్పుడూ లేనిది కవిత కూడా అక్కడికి వచ్చి అన్నీ అమరుస్తోంది. పార్టీ మొదలు కాగానే మహిళలిద్దరూ తుర్రు మన్నారు. బుచ్చిరాజు సోడా మాత్రం తాగి ఆ 'నిషా' లో సోడా బుడగల్లా పేలుతున్నాడు. అస్తమానమూ నవ్వేస్తున్నాడు.

మిగతా అందరూ కలిసి పెగ్గుకి పదిసార్లు నవ్వితే వాడు ఇరవై జోకులు వేస్తున్నాడు. శాస్త్రీజీ సగర్వంగా అందరివైపు చూ స్తూ తన గొప్పతనాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఆయనని తాగమని నేను రిక్వెస్టు చేస్తే 'యదార్ధవాదీ మందు విరోధీ' అని అన్నారు పెద్దలు. నాకు వేదాల్లోని సోమరసం తప్ప మరో డ్రింకు పడదు" అని నేర్పు గా తప్పించుకున్నారు.

బుచ్చిరాజు జోకులతో నా కడుపు నిండిపోయింది. మధ్య లో అందరూ మందులో మునుగీత కొడుతున్న అదను చూసి బుచ్చిరాజును బయటకు లాక్కెళ్ళి చెడామడా ప్రశ్నలు వేశాను.
"అంతా శాస్త్రీజీ దయరా! ఆయన కవితకు నేర్పిన ఎక్సర్ సైజు గొప్ప మిరకిల్ చేసింది. తర్వాత చెప్తాలే" అన్నాడు మురిపెంగా. ఇంటికెళ్ళాక గిరిజ చెప్పింది. కవిత కళ్ళ ఎక్సర్ సైజు తనూ చేసి చూపించింది. "నడుము పై భాగం అటూ ఇటూ తిప్పాలి. చేతులు ఫ్రీగా వదిలేయాలి" అంటూ చేసి చూపిస్తుంటేనూ, గిరిజ కళ్ళు చేపల్లా ఆడటం చూస్తుంటేనూ నాకు చెప్పలేని హాయి కలిగింది.

"కవితకు డాన్స్ నేర్పించారు కాని పెళ్ళయ్యాక ఇంట్లో ఎలా చేయడం అని సిగ్గు పడేదండీ. ఈ కళ్ళ ఎక్సర్ సైజు డాన్స్ కాదుగా అంచేత శ్రద్ధగా చేయడం మొదలెట్టింది. అది ఓ రోజున మీ ఫ్రెండు చూశాడట. అంతే! ప్రేమలో పడ్డాడు!"

"గొప్ప పనే చేసింది. ఆ డాన్సేదో ముందే చేసి ఉంటే వాడి నవ్వుకి నిషేధం ప్రకటించేవాడు కాదుగా!"
"కవితకి అలాగని ఎలా తెలుస్తుంది చెప్పండి. ఆయనకి ఆవిడ డాన్స్ నేర్చుకున్నది కనుక తను అడక్కుండానే డాన్స్ చేస్తున్నట్లు నడవాలని ఉండేదట. ఎవరికీ తెలీదు కాని మీ మగాళ్ళకి సిగ్గెక్కు వండీ. అడిగితే పరువు నష్టం అనుకుంటారు. మగమహా రాజులకి పెళ్ళాలు అన్నీ అమర్చిపెడితే చాలదు. రోజూ దొమ్మరాట కూడా ఆడాలని మనసు! ఎంత స్వార్ధం"

(ఆంధ్ర పత్రిక సౌజన్యం తో 1972 దీపావళి సంచిక నుంచి)

## రంగ మహల్ రహస్యం

డా. సూర్య ప్రకాష్, Piscataway, NJ

ఒరేయి సూర్యం రంగమహల్ లో జంగ్లీ వచ్చిందిటరొయ్ క్రొత్త ప్రింట్ కూడాట పద పద అని ఒక అరుపు అరిచేసి మిగతా "బీజీస్" ను పోగెగయ్యడానికి రై రై మని వాడి డొక్కు సైకిలు మీద ఎర్రయజ్డీ మీద రాజెష్ ఖన్నా లా ఫీల్ అవుతూ అదృశ్యమైపో యా డు మా "దావుదు" గాడు. ఇక్కడ రెండు విషయాల మీద మీకు చిన్న క్లాస్ తీయాలి. దావూద్ అంటే ఏ ఇబ్రహీమో, మొహమ్మదో అనుకునేరు సుమా. వాడి అసలు పేరు దావులూరి శ్రీరామచంద్ర మూర్తి, మోహాన పెద్ద బొట్టూ వాడును ఎప్పుడు చూసిన అప్పుడే

గుడినించి వచ్చినవాడిలా ఎంతో కళగా ఉండేవాడు. అప్పట్లో వాడు గుడికి వెళ్ళడానికి పెద్ద కారణం" కలరు". కలరు అంటే మెడికల్ కాలేజీ భాషలో అమ్మయిలు అనీ, మంచి కలరు అంటె అందమైన అమ్మాయిలు అనీ కాలేజిలో అడుగు పెట్టగానే తెలుసు కున్నాను, సీనియర్ల ధర్మమా అని. వీడు మెడికో కాకపోయినా కలరు కోసం గుంటూరులో అన్నీ గుడులు రౌండ్ చేసేవాడు. వీడి దగ్గర కలరు కనిపెట్టే మిషిను ఉండేదని వినికిడి.

రెండోది, "బీజీస్" అంటే పాప్ గ్రూప్ గిబ్స్ బ్రదర్స్ కాదు. గుంటూరు బ్రాడీపేట లొ మేము పదిమంది అక్కడ ఉన్న గురవ య్య హైస్కూల్ లొ కలసి చదువుకున్న వాళ్ళము ఇప్పుడు ఎక్క డెక్కడకో వెళ్లిపోయినా మమ్మల్ని మేము"బ్రాడీపేట గ్యాంగు "అని పిలుచుకుంటాము. ఆ బ్రాడీపేట గ్యాంగుకు షార్ట్-కట్ "బీజీస్" అని మార్చాడు పాశ్చాత్య సంగీతం వినే ఒక వెధవాయి. ఈ పది మందిలో ఆరుగురు గుంటూరు మెడికల్ కాలేజికి వెళ్ళడం మూ లంగా మిగతా నలుగురికికూడా ఒక్క డిగ్రీ మాత్రము లేదు గాని కాలేజి విషయాలు అన్నీ అంటే కలరు గురించి పొలిటిక్స్ గురించి కొంతమంది కాలేజిలొ చదివిన వాళ్ళ కన్నా ఎక్కువగా తెలుసు. ఆ బీజీసుకు సేనాధిపతి మా ఈ దావూద్. అది ఎందుకో ముందు ముందు మీకే తెలుస్తుంది

ఇకట్టా అయిన బీజీస్ అందరు రంగమహల్ వైపు బయ లుదేరాము. రంగమహల్ అంటే మరి దానికీ ఒక చిన్న కథ. పెద్ది ల్లు చిన్నిల్లు టైపులో ఆకాలంలో గుంటూరులో మూడు జంట సిని మాహాళ్ళు ఉండేవి. క్రింద పెద్ద హాలులో మాస్ తెలుగు సినిమాలు పైన చిన్న హాలులో క్లాస్ హింది సినిమాలు వెసేవారు. మా అదృ ష్టం మా బ్రాడీ పేటకు రంగమహలు రాయి విసురు దూరం దానితొ పాటు అన్ని మంచి హిందీ సినిమాలు అక్కడకే వచ్చేవి. రంగ మహలును చూస్తే ఇది నిజంగా ఒక ఇంజనీర్ ప్లాన్ వేసి కట్టాడా అనిపిస్తుంది. కొన్ని వందల సినిమాలు చూసిన మా బీజీస్ కే అది ఒక పెద్ద పజిల్. ఎటునుంచి పైనికి వెళుతున్నామో ఎటునుంచి దిగుతున్నామో ఎప్పుడూ కొత్తగా ఉండెది. మెట్లు ఎంత సన్నగా ఉండేవంటె కొద్దిగా లావుపాటి వాళ్ళు ప్రక్కగా తిరిగి మెట్లు ఎక్కే వాళ్ళు.ఇంక పైనుంచి ఎవడైనా దిగితే పల్లెటూళ్ళో రోడ్డు మీదలాగ ఎవరో ఒకరు వెనకకు వెళ్ళాల్సిందే. అందుకేనెమో స్టూడెంట్స్ తప్పితే ఎవరు వచ్చేవారు కాదు. రంగమహలుకు. అప్ప ట్లో ఒక నిండుచూలాలు సినిమా చూద్దామని వచ్చి మెట్లెక్కి పైకి వచ్చే టప్పటికి నొప్పులు మొదలైనాయని ఆవిడని క్రిందకు తీసుకు రావడం ప్రసవం కన్నా కష్టమైందని చెప్పుకునేవారు.

దావూదు పట్టుకు వచ్చిన టిక్కట్లు తీసుకుని మేము నెమ్మ దిగా వెళ్ళి బాల్కనిలో సెటిల్ అయ్యాము. ఏ సినిమాకైనా టిక్కట్లు పట్టుకురావడంలో మా దావూదును మించినవాడు లేదు. వాడు మా బ్రాడీ పేట లిల్లీ, దానికి తోడు బస్కీలు ఆసనాలు వేసేవాడు ఎంత గుంపు జనమైనా దూసుకుపోయి ఇట్టే కౌంటర్ దగ్గర తేలే వాడు. మేము షొలే మొదటి రోజు మొదటి ఆట చూడ గలిగా మంటే అది మా దావూదు ప్రాప్తమే, అందుకే వాడు మా బీజీసుకు సేనాధిపతి. అంతేకాదు ఇంటర్వల్ లో టీ సమోసా కూడా వాడి ప్రాప్తమే. ఎంత జనం ఉన్నా రెండు చెతులతో నాలుగు టీ కప్పులు రెండు పేట్ల సమోసాలు తీసుకు రాగల సమర్థుడు. నేను ప్రయ త్నించి వేడి వేడి టీ నా మీద ప్రక్కన వాడిమీద పోసి తిట్లు తిని 'మనకెందుకురా ఈ దండగ మన దావూదుండగా' అని మానుకు న్నాను.

జంగ్లీ సినిమా మొదలైంది, బాల్కని అంతా నిండి పో యింది, దావూద్ గాదు అటు ఇటు చూసి ఒరేయి అంతా మెడికల్ కలరే రొయ్, ఫస్ట్ ఇయరునుండి ఫైనల్ ఇయరు వరకు అమ్మాయి లు ఎవరెవరు వచ్చిందో చెప్పడం మొదలుపెట్టాడు. ఓరినీ కాలేజిలో చదివేమాకే తెలియదు మా సీనియర్ల పేర్లు నీకెట్లా తెలు సురా ప్రక్కన రమణగాడి ఆవేదన. నేను మటుకు ఇవేమి పట్టనట్లు ఆ సినిమాతో ఫిల్మ్ ఫీల్డ్ లో అడుగుపెట్టీన సైరా బాను మీద ఫొకస్ అయిపోయాను, వెనక సీట్లొ అమ్మయిలు గట్టిగా మాట్లాడుకుంటూ షమ్మీకపూర్ మీద ఒకటే జొకులు. 'కోతి కపూర్ను చూడవే' అని కాకి ముక్కు దొండపండులా లేదు ఆ సైరా బాను అని కామెంట్స్ విసరడం మొదలుపెట్టారు. ఇలా ఆడవాళ్ళు జొకులు వేయడం మా బీజీసు కు నచ్చలా ఇదేమిటి ఎప్పుడూ గొడవ చెసే మన సూర్యం ఇలా మన్ను తిన్న పామై పొయాడు, ఈ వెనక వాళ్ళకు బదులు చెప్పెదెలా అని వాళ్ళ ఆందోళన, అప్పుడు వచ్చింది రఫీ గారి పాట "అయ్యాయ్య సూకు సూకు". అందరు పాటలో నిమగ్నమై పోయారు చరణం అయిపోయినది, మళ్ళీ రఫీ 'అయ్యయ్యా సూకు'

అనే లోపల నేను గట్టిగా 'అయ్యయ్యా సూకు సూకు' అని అరచాను అంతే హాలు మొత్తము అందుకున్నారు. ఇంక పాట అంతా ఎప్పుడు 'అయ్యయ్యా సూకు సూకు' వచ్చినా బాల్కనిలోని మొగవాళ్ళంతా కోరస్ అయి పొయారు. మా బీజీస్ అమ్మయ్య మనవాడు లేచాడు మన పరువు నిలబెట్టాడు అనుకున్నారు. సిని మా అయిపోయినతరువాత బలరాం టీ స్టాల్ లో కలాకండ్ ఇప్పిం చారు మా వాళ్ళు. ఇప్పటికీ ఆ పాట విన్నప్పుడల్లా ఈ సంఘటన గుర్తు వచ్చి చిరునవ్వు తెప్పిసుంది.

అన్ని మధురస్మృతులకు కారణమైన రంగమహల్ ఇప్పు డు లేదని ఈ మధ్యనే పూర్తిగా నేలమట్టం చేసారని మొన్న ఎవరో చెబితే నమ్మశక్యం కాలేదు. వెంటనే గుంటూరులో ఉన్న దావూదు ను పిలిస్తే నిజమేరా అన్నాడు. మనప్పటి రంగమహల్ కాదురా పూర్తిగా చెడిపొయింది, మలయాళం సినిమాలు వాటి మధ్య బ్లూ సినిమాలు చూపించేవారు కలక్షన్లకోసం. మల్టిప్లెక్స్ లు వచ్చి పాత సినిమా హాళ్ళలకు క్రొత్త సినిమాలు ఇవ్వకపోవడం వలన బిజినెస్స్ పూర్తిగా తగ్గిపోయింది, చివరకు నేలమట్టమై పొయిందిరా అన్నా డు. ఎన్నో విషయాలు చెప్పుకొని వాపోయా ము. పోనిలే ఇకమీదట కట్టేదేదొ మంచి అర్కిటెక్ట్ తొ కట్టిస్తారులే అని సంతృప్తి పడ్డాము. ఎట్లా ఎక్కాలో ఎట్లా దిగాలో అంతా గజి బిజిగా ఒక పద్మవ్యూహం లా వుండే మా రంగమహల్ ఇకలేదు. ఎందరో ప్రేమికులకు అండగా నిలిచిన మా రంగ మహల్ ఇక లేదు. శంకర విలాస్ సెంటర్, మిరపకాయ బజ్జీలు, బలరాం టీ స్టాల్, రంగ మహల్ సిమాలు ఇవన్నీ నా గుంటూరు జ్ఞాపకాలు. ఎలా మరచిపోతాను? ఆత్రేయ గారన్నట్లు" కాలాలు మారినా –గాడ్పులే వీచినా...

*మనుజులే దనుజులై మట్టిపాల్జేసినా*
*నీవు నా హ్రుదయనా నిత్యమై సత్యమై*
*నిలిచివుందువు రంగ మహలు*
*నిలిచి వుందువు రంగ మహలూ...*

## నాకు నచ్చిన పద్యం

**శ్రీమతి కాశీనాధుని రాధ, డోవర్, న్యూజెర్సి**

*శా. ఇంతింతై, వటుఁడింతయై, మఱియుఁ దా నింతై, నభోవీధి పై*
*నంతై, తోయదమండలాగ్రమున కల్లంతై, ప్రభారాశి పై*
*నంతై, చంద్రుని కంతయై, ధ్రువుని పైనంతై , మహర్వాటి పై*
*నంతై, సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై.*
*– భాగవతం. అష్టమ స్కంధం. ప. 622*

*మ. రవిబింబం బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై,*
*శ్రవణాలంకృతియై, గళాభరణమై, సౌవర్ణకేయూరమై,*
*ఛవిమత్కంకణమై, కటిస్థలి నుదంచ ద్ఘంటయై, నూపుర*
*ప్రవరంబై, పదపీఠమై వటుఁడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్.*
*– భాగవతం,అష్టమ స్కంధం ప. 623*

ఈ పద్యాలు పోతనగారి భాగవతంలోనివి అని నేను ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఎందుకంటే ఇందులో మొదటి పద్యం లో ఉన్న "ఇంతింతై వటుడింతయై" అన్న ముక్కని కావలసిన పుడల్లా తన బాబుగారి సొత్తులా వాడేసుకోవడం ప్రతి తెలుగు వాడు (కనీసం మొన్నమొన్నటిదాకా) చేసే పని. రెండవ పద్యం "రవిబింబం బుపమింపఁ బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై" ఇది కూడా అందరికి కంఠోపాఠం వచ్చినా, రాకపోయినా, దాని భావం మాత్రం చెరగని ముద్రలా మనసుకు అంటుకుపోయి ఉంటుందన డం అతిశయోక్తి కాదు.

ఇకపొతే 'ఇవి నాకు నచ్చిన పద్యాలు' అని నేను నోరు తెరిచి అనేలోపునే మరో వెయ్యిగొంతులు నాకంటే ముందే అంటా యని నాకు తెలుసు. మనం ఎక్కువ గొడవ చేసినా ఇబ్బందే వీటిలో మొదటిది వేగంగా పరుగెత్తే పులి. రెండవది మదించిన ఎత్తై న ఏనుగు. పోనీ పేచీలూ, గొడవలూ లేకుండా నెమ్మదిగా 'మనకి నచ్చిన పద్యాలు' అనేస్తాను.

ఈ పద్యాలకి సందర్భం అందరికీ తెలిసిందే అయినా చెప్పుకుందాం.

బలి చక్రవర్తి ధాటికి ఓడి, చెడిన ఇంద్రుడిని, దేవతలని కాపాడడానికి విష్ణువు వామనుడిగా అవతరిస్తాడు. పుట్టిన వెంట నే వడుగు చేయించుకుని, వడివడిగా బలి యజ్ఞవాటికకు చేరు


Balaji Flowers Usa
Flowers:
Rose Garlands
Lilly Garlands
Milni & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Handings & Thorons
Barat & Engagement Garlands
Garlands Made in USA
Wedding Items:
Wedding Items
Rose Garlands
Lilly Garlands
Barat & Engagement Garlands
Mini & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Hangings & Thorons
Pooja Items:
Pooja Garlands
Pooja Flowers
Homan Items
Gift Items
Pooja Leaves
Other Wedding Items
Temple Garlands
Snacks
180 Talmadge Road Edison NJ 08817
(Inside IGO Indian Grocery Outlet)
Phone: 848-666-1080
www.balajiflowersusa.com


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

కుంటాడు. అక్కడి సభ్యులు అంతా ఇతగాడిని చూసి, 'శివుడో, విష్ణువో, బ్రహ్మో, సూర్యుడో, అగ్నో మారువేషంలో వచ్చాడేమో, లేకపోతే ఇంతటి తేజస్సు, సౌందర్యం మరి ఎవ్వరిలో ఉంటుంది?' అని చెవులు కొరుక్కున్నారుట. తరువాతి కథ ఎలానడిచిందో కూడా మనకందరికీ తెలిసిందే కదా. ఆ వచ్చిన బ్రహ్మచారిని 'ఇది కావాలా? ఇది కావాలా? అని బలిచక్రవర్తి అడగడం, 'అది నాకెందుకు?ఇది నాకెందుకు?' అని ప్రశ్నలకు ప్రశ్నలతో అతి గడుసుగా జవాబు చెప్పి, చివరికి మూడడుగులు నేలని ఇమ్మని అడగడం, ఇది విష్ణువు మాయ అని శుక్రాచార్యుడు హెచ్చరించి వారించడం జరుగుతుంది.

*మ. కమలనాభు నెఱింగి, కాలంబు దేశంబు*
*నెఱింగి, శుక్రు మాట లెఱింగి, నాశ*
*మెఱింగి, పాత్రమనుచు నిచ్చె దానము బలి*
*మహి వదాన్యుఁ డొరుఁడు మఱియుఁ గలఁడె.*

*– భాగవతం. అష్టమస్కందం. ప. 613*

వచ్చిన వాడు విష్ణువని, తనకు కీడుకలుగబోతోందని, గురువు శుక్రాచార్యుడు చెప్పినది నిజమని తెలిసి కూడా పొట్ట నిండా మాయలున్న ఆ పొట్టివాడిని సాదరంగా పిలిచి, చిరునవ్వుతో కాళ్ళు కడిగి దానం ఇచ్చాడు.

ఇక ఆలస్యం లేకుండా త్రివిక్రముడై విక్రమించాడు వామనుడు. కంటికి, ఊహకి అందని ఎత్తులకు ఎదిగిపోయాడు. ఈ విషయాన్ని వర్ణించడానికి కాదు, కాదు, చదివేవారికి, వినే వారికి చూపించడానికి పోతన్నగారు, జరుగుతున్న సంఘటనలో ఉన్న వేగాన్ని సూచిస్తూ, ముందుగా ఒక శార్దూలంతో మొదలుపెట్టారు. 'ఇంత' అనే పరిమాణాన్ని చేత్తో చూపిస్తున్నట్టుగా మొదలు పెట్టి, 'వటుడు ఇంతయై, మఱియు తాను ఇంతై' అన్నారు. అటుపైన చెప్పడానికి కూడా వ్యవధిలేక మన చెయ్యిపుచ్చుకుని తనతో బాటుగా లాక్కుపోతారు పోతన్నగారు. ఈ సంఘటన అంతా క్షణాల కంటే అతి తక్కువ కొలమానంలో జరుగుతోంది. కనుక ఈ లోపునే ఆ ఇంతవాడు ఆకాశాన్ని చేరుకున్నాడు. ఆ సంగతి గమనించే లోపునే మేఘమండలాన్ని దాటి, వాటికంటే పైనున్న వెలుగుల పోగులను దాటి పోయి, చంద్రుని కూడా దాటి మరింత ఎత్తుగా వెళ్ళిపోయాడు. 'అహా' అనే లోపునే ధ్రువనక్షత్రాన్ని మించి ఎదిగి, మహాలోకాలని దాటి బ్రహ్మలోకాన్ని మించిపోయాడు. ఇక 'అటుపై ఏవుంది?' అన్నది ఎవరికి ఎరుక? కాబట్టి బ్రహ్మాండమంతటా నిండిపోయాడు. – అంటూ ముగిసింది పద్యం.

ఇంక చెప్పడానికి ఏముంది? కాని ఇక్కడ పోతన్నగారు, "ఆ .." అని మనం అయోమయంలో పడడం గమనించినట్టుగా, హఠాత్తుగా ఆగి, మెరుపుతీగలాంటి ఊహ తట్టి, మనకి బోధ పడేటట్టు చెప్పడానికి మరో మత్తేభాన్ని పట్టుకొచ్చారు. క్లాసులో కూర్చున్న పిల్లలకి గబగబా బోర్డు మీద బొమ్మవేసి, వివరించే గురువుగారిలాగ మనకి అర్థం అయ్యేది, అందుబాటులో ఉన్నది అయిన ఉపమానాన్ని పుచ్చుకుని ఇలా చెబుతున్నారు.

సూర్యబింబం మనకి తెలుసుగా భూమికంటే వందరెట్లకు పైగా పెద్దది. బంగారపు రంగులో మెరిసిపోతూ ఉంటుంది. దాన్ని తలుచుకుని కళ్ళు మూసుకుందాం. ఎందుకంటే ఇది భూమ్మీదో, ఆకాశంలోనో పట్టే వస్తువు గాని, దృశ్యంగాని కాదు. మనసుతో చూడవలసిందే.

ఆకాశంలో ఉన్న సూర్యబింబం ఇంకా మనసులోనే ఉంది కదా. ఇప్పుడు చూద్దాం. అది ఆకాశంలోకి విక్రమిస్తున్న వామనుడి తలమీద ముందు గొడుగులా కనబడింది. అటు తరువాత అతడు మరింతగా పెరిగిపోవడంతో తలమీద పెట్టుకున్న మణి భూషణానికి వలె ఉంది. ఆపైన మరింత విశాలంగా, ఎత్తుగా పెరిగిన అతనికి అది చెవికి పెట్టుకున్న కుండలంలా కనబడు తోంది. మరో క్షణానికి కంఠంలో వేసుకున్న మాలలో ఉన్న మణిలా మెరిసింది. అటుపై భుజానికి తొడిగిన కేయూరంలా కనబడింది. ఆ తరువాత చేతికి కంకణం అయింది. ఆ పైన నడుమున ఉన్న మొలతాటి ఘంటలా వెలిగింది. అటు పిమ్మట కాలికి తొడిగిన అందెలా మెరిసి, చివరికి పాదాలకింద పీఠంగా మిగిలిపోయింది. ఇక్కడ సూర్యుడికి కదలాడానికి వ్యవధి చోటు రెండూ లేవు. మహావేగంతో కదులుతున్నది త్రివిక్రముడి ఆకారం. ఇలా తెలిసినది, కంటికి కనబడేది అయిన వస్తువుని తీసుకుని, కంటి చూపుకి ఒదగని త్రివిక్రముడి ఆకృతియొక్క స్ఫూర్తిని కలిగించడం అన్నది అత్యద్భుతమైన ప్రతిభ.

"***ఒకపరి జగముల వెలినిడి, ఒకపరి లోపలికి గొనుచు ఉభయము తానై***' అన్నట్టు లోకాలు అంటే భూమి, నక్షత్రాలు,

గ్రహాలే కావు "గాలెక్సీలు". వీటి నిండా ఉన్నది, బయట ఉన్నది కూడా ఆ భగవంతుడే నట. అటువంటి సర్వవ్యాపికి పెరగడం, వ్యాపించడం అనేది ఉండదు. మనం ఎదిగి చూసేది కాదు ఈ బొమ్మ. కాబట్టే కళ్ళు మూసుకుని ఊహించవలసిందే. అందుకే ఎన్ని చిత్రాలు, చలన చిత్రాలు కూడా ఈ బొమ్మని చూపించలేక పోయాయి.

భగవంతుని మీద అచంచలమైన విశ్వాసం ఉన్న వ్యక్తి కాబట్టే పోతనగారు దీన్ని మనకి అర్ధంఅయ్యేటట్టు చెప్పి చూశారు. ఊహాతీతమైన దృశ్యాన్ని ఊహించుకోవడానికి అవకాశాన్ని కలిగించారు. తిరుమల–తిరుపతి దేవస్థానంవారు ప్రచురించిన భాగవత ప్రతికి ముందుమాటలు పలికిన శ్రీ నండూరి రామకృష్ణాచార్య ఈ పద్యాన్ని గురించి చెబుతూ ..

"ఏ కవి ఏభాషలో వర్ణనాతీతమైన ఈ అద్భుత సన్నివేశం అభివర్ణించగలడు?" అంటారు. అంతేకాదు ఆయన చెప్పినట్టుగా ఇది "వామనమైన భాషకు త్రివిక్రమత్వం చేకూర్చే" ప్రయత్నం. ఇలాంటి సాహసానికి పూనుకోవడం 'పలికించెడి వాడు రామభద్రుండట' అని నమ్మిన పోతన్నగారికే చెల్లింది. చదివేవారికి పదం పదం విడదీసి అర్ధం చేసుకునే చేవ లేకపోయినా తన ఒరవడితో వారి మనసులో భావచైతన్యం కలిగించ గలిగిన ప్రతిభావంతుడు యితడు. ఈ గుణం వల్లనే 'తెలియవచ్చినంత తేటపరతు" అని వినయంగా విన్నవించుకున్న పోతన్న నిజంగా సామాన్యుల గురించి ఆలోచించిన 'మనకవి', 'ప్రజాకవి' అయ్యారు.

## వినోదయాత్రలు

**శ్రీమతి భావరాజు భారతి**

ఈమధ్యనే స్నేహితురాలు సుభద్ర కలిసినప్పుడు "మీ అలాస్కా యాత్ర ఎలా జరిగింది?" అన్నాను. ఎందుకంటే, జూలైలో కనిపించినప్పుడు ఎంతో ఉత్సాహంతో "నేనూ, మావారూ పదిరోజులపాటు అమెరికాలోని అత్యద్భుతమైన ప్రదేశం 'అలాస్కా' వెళ్తున్నామని" చెప్పింది. ముందు విమానంలో, తరువాత సముద్రంలో ఓడ(క్రూజ్ షిప్) లో ప్రయాణం, ఆ తరువాత ట్రైన్ ప్రయాణం అనీ, అలాస్కాలోని మంచు కొండలు, ప్రకృతి సౌందర్యం, అక్క డి ప్రజల సంస్కారం, నడవడి, ఆహార వ్యవహారాలు తెలుసు కోవాలన్న ఆతృత, సంతోషం ఉట్టిపడ్డాయి సుభద్ర గొంతులో. నేనూ అంత ఉప్పొంగిపోతున్న ఉత్సాహంతో "నేనూ, మావారు పది సంవత్సరాలక్రితం అదే ప్రయాణం చేసి అలాస్కా చూశా"మని, అదొక మరువలేని అనుభూతి అని చెప్పి, తిరిగి వచ్చాక కబుర్లు, ఫొటోలతో కలుద్దామని వీడ్కోలు చెప్పాను.

కొన్నాళ్ళ తరువాత సుభద్రని కలిశాను. ఎంతో ఉత్సాహం తో అలస్కా వెళ్ళిన సుభద్ర మాములుగా మాట్లాడుతూ వుంటే, నేనే వుండబట్టలేక, అలాస్కా ప్రయాణం, వింతలు, విశేషాలు, ఫోటోలు, సూవనీర్స్, షాపింగ్ గురించి అడిగేశా. "అయ్యో! అసలు నువ్వు అడిగావు కానీ, ఎవ్వరికి అసలు గుర్తుకూడా లేదు మా వెకేషన్ గురించి" అనేసరికి, అదేమిటీ అన్నా. ఏముందీ, మేము ఎవరితో మాట్లాడినా, అలాస్కా మొన్ననే వెళ్ళామనో, మూడేళ్ళ క్రిందటే చూసోచ్చామనో, ఎప్పుడో చాలా ఏళ్ళ క్రితం చూసామనో అన్నారట. అందరూ చూశాక మేము కొత్తగా మాట్లాడటానికేముం ది అనేసింది సుభద్ర ముక్తసరిగా.

ఎప్పుడూ వినోదయత్రాలూ అదే ... వెకేషన్లు మాత్రం నాకూ, మావారికి, మా అమ్మాయిలకే అనుకునేదాన్ని నేను. సుభద్ర నిస్పృహ వినగానే తను వెకేషన్లు ఏ దృష్టితో ఆలోచిస్తోందో అన్న సందేహం మొట్టమెదటి సారిగా వచ్చింది నాకు. అసలు వినోద యాత్రలకెందుకు వెళ్తాం? ఎవరికోసం వెళ్తాం? మనకోసమే అని నమ్మిన నాకు క్రొత్త ఆలోచనలు రావడం మొదలయ్యాయి. సుభద్ర ఏమి చెప్పకపోయినా, ఎంతో చెప్పినట్టనిపించింది. ఎందుకంటారా, అందరికి అట్టే తెలియని ప్రదేశానికి చాలా ప్లాను చేసి, డబ్బు ఖర్చు చేసి వారం రోజులపాటు భూలోక స్వర్గం అనిపించే అలస్కా వెళ్లి వచ్చామని, ఫోటోలు, విడియోలు, సూవనిర్స్ ఏంతో గర్వంగా తన బంధుమిత్రులందరికీ చూపాలనుకున్న సుభద్రకి

ఎవరూ తను అనుకున్నంతగా తన ఉత్సాహాన్ని పంచుకోక పోవడం మరి అశాభంగమే!! తను అనుభవించడం కన్నా అవతలి వాళ్ళు గుర్తించి పొగడలేదనేదే సుభద్ర బాధ అని తేలిపోయింది.

ఈనాటికీ అలాస్కా ప్రయాణమే కాదు నేను మావారు కలిసి వెళ్ళిన విదేశాలు, ప్రదేశాలు నాకు చాలా మటుకు గుర్తుండడమే కాదు, ఆ యాత్రలలో తీసిన ఫోటోలు, విడియోలు, తెచ్చిన సావనీర్స్ వాటి వెనక వున్న కథలని ఇప్పటికీ (వినేవాళ్ళే వుండాలి కానీ) కళ్ళకి కట్టినట్లు చెప్పగలను. ఇక మా శ్రీవారికి ఇవేమీ పట్టకపోగా, వెళ్లి వచ్చాక తిరిగి వచ్చిన ప్రదేశాల గురించి మాట్లాడుతుంటే, ఒక్క సారైనా తలుచుకోరు సరికదా వెకేషన్ అయిపోయి "ఎంజాయ్ చేసి వచ్చాం కదా, ఇంక తిరిగి మన దైనందిన కార్యక్రమాలు, ఉద్యోగం, మిగతాపనుల గురించి ఆలోచిస్తున్నా" అంటూ మాట మార్చేస్తారు. వినోద యాత్రాలంటే ఒక్కొక్కరికి ఒక్కొక్క అనుభూతి, అనుభవాలు, జ్ఞాపకాలు అనేది మాత్రం నిజం.

చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటే మా అమ్మ, నాన్న గారు అసలు ఎక్కడికన్నా "వినోద యాత్ర"ల కెళ్ళారా అని. మహా అయితే సినిమాలకి వెళ్ళారంతే. పిల్లలను సెటిల్ చేసి, అంటే చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు జరిపి, అ తరవాతే తీర్థయాత్రలకి వెళ్లాలనుకునే వారంతే. అప్పుడు కూడా "వినోద యాత్రలు" కాదు వాళ్లనుకునేది "తీర్థయాత్రలు" అంటే కాశీ, ప్రయాగలో, ద్వాదశి జ్యోతిర్లింగాలో, లేదా మరో గుడో, గోపురమో అన్నమాట. మన పై తరాలలో చాలామంది పిల్లలున్న పెద్ద కుటుంబాల్లో, ఆ తల్లి తండ్రులు అందరి చదువులూ, పెళ్ళిళ్ళు చేసి పిల్లలను వారి వారి జీవితాలలో సెటిల్ చేసేసరికి, ఆ తల్లి తండ్రులకు డబ్బు, ఓపికా కూడా తగ్గి ముసలితనం వచ్చేది. అసలు "వినోద యాత్ర" కానీ వెకేషన్ కానీ నా చిన్నతనంలో వినలేదు. ప్రతి వేసవిలో బడి మూసినప్పుడు నేను, అమ్మ, నాన్నగారు, తమ్ముళ్ళు ముగ్గురం బొంబాయి నుంచి కాకినాడలో అమ్మమ్మ, తాతగారింటికి వెళ్లి నెలరోజులుండడం మా ఫ్యామిలీ వెకేషన్ అని నమ్మించారు మా తల్లి తండ్రులు.



మేము నిజమని నమ్మడమే కాదు, రెండురోజులు ట్రైన్లో ప్రయాణం అయినా సరే, ఆ వేసవి శలవల కోసం ఎదురు చూసే వాళ్ళం. కాకినాడ చేరాక చుట్టుప్రక్కల వున్న ఊళ్ళు తిరుగుతూ, పెళ్ళిళ్ళూ, పేరంటాలు, గృహప్రవేశాలు, ఉపనయనాలకూ వెళ్ళ డం, పిండివంటలు, మామిడి పళ్ళతో విందు భోజనాలు చెయ్యడం తో అదే గొప్పగా అనిపించేది. అక్కడ బంధు మిత్రులంతా మమ్మ ల్ని బొంబాయి మహానగరం నుంచి వచ్చామని మరింత ముఖ్య అతిథులుగా చూడడమే కాక బొంబాయి వింతలూ విశేషాలు అడు గుతుంటే బోలెడు మురిసిపోయేవాళ్ళం.

పెళ్లి తరువాత అమెరికా రావడంతో, క్రొత్త జీవితంతో బాటు, వినోద యాత్రలూ, విలాస యాత్రలు అంటే వెకేషన్లు అనే మాటలు తెలిశాయి. ఇద్దరమ్మాయిలతో, కారులో వందలకొద్దీ మైళ్ళు డ్రైవ్ చేస్తూ, సాధారణమైన భోజన, పడక వసతులతో అమె రికా యాత్రలెన్నో చేశాం.

నా చిన్నప్పుడు అమ్మ నాన్నగారు చెప్పినట్టే, కారులో దేశ మంతా తిరగడమే వెకేషన్ అంటే, అని మా చిన్నారులని ఒప్పిం చేసాం. మరొక తరం దాటాక వచ్చిన మార్పు ఏమంటే, మా మనుమలని ఈ రోజుల్లో మా అమ్మాయిలిద్దరూ ప్లేనులో విదేశాలు తిప్పుతున్నారు. మా తరంలో రైలుబండి, అమ్మాయిల తరంలో కారు ప్రయాణాలు దాటి మనుమల తరంలో విమానప్రయాణాలకి మారడమే కాదు, వినోదయాత్రాల నిర్వచనం లో కూడా మార్పులొ చ్చాయి. ఏ తరానికదే సంతోషం, తృప్తి అనుకుందాం.

ఇరవయ్యవ శతాబ్దంలో పుట్టి ఇరవయ్యొకటోవ శతాబ్దం చూస్తున్న నాకు, వయసుతోబాటు మనుష్యులలో ఆచార వ్యవహా రాలలో చాలా మార్పులనే చూస్తున్నాను. ఇప్పటితరంలో ఒకరో ఇద్దరో పిల్లలతో, వారిని పెంచి సెటిల్ చెయ్యడం కొంత సుల భమయిందనే చెప్పాలి. పిల్లలు, తల్లితండ్రులు కూడా ముందా లోచనతో, 'వెకేషన్' అంటూ తరచూ స్వదేశ వింతలు మాత్రమె కాక, ప్రపంచలోని అద్భుతమైన ప్రదేశాల యాత్రలు కూడా చేస్తున్నారనడంలో ఏ మాత్రం అతి శయోక్తి లేదు. సరే పిల్లలు కూడా పెద్ద చదువులు, మంచి ఉద్యోగాలతో ప్రపంచయాత్రలు తరచుగా చేస్తున్నారని నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈనాటి వధూవరులు పెళ్లి వేడు కలతో బాటు (అంతకన్నా ముందే అనచ్చుకూడా), హనీమూన్ ప్లాన్స్ చేస్తున్నారు. హనీమూన్ పేరుతో పెళ్లి, రిసెప్షన్ వేడుకలకన్నా, మరిన్ని రెట్లు విదేశ యాత్రలకి డబ్బు ఖర్చుచేస్తున్నారనిపిస్తుంది. వింతేమంటే, ఈరోజుల్లో పెళ్లి కూడా వింతలూ, వినోదాలతో కలసిన ప్రదే శాలల్లోనో, మంచి వాతావరణం, చుట్టూ సముద్రం వున్న ద్వీపాల లోనో, కొండలు, కోనలూ వంటి ప్రకృతి సౌందర్యానికి ప్రాముఖ్యత ఇస్తూ ఆయా ప్రదేశాలలో పెళ్ళిళ్ళు జరుపుతున్నారు. దీనినే "డెస్టినేషన్ వెడ్డింగ్" అంటున్నారు ఈ రోజుల్లో. అంటే, పెళ్లికి వ చ్చిన బంధుమిత్రులంతా వివాహవేడుకల తరువాత ఆ ప్రదే శంలోని వింతలు చూస్తూ వినోదయాత్రగా మరి కొన్ని రోజులు గడపాలని వధూవరుల ఉద్దేశ్యం.

21వశతాబ్దంలో దంపతులు, కుటుంబాలు, మిగతా బం ధుమిత్రులు– ప్రత్యేక వేడుకలు, అంటే వివాహ వార్షికోత్సవాలు, ప్రత్యేక పుట్టినరోజులు, చదువులలో పట్టభద్రులైన తరువాత, ఈ విధమైన వేడుకలని గుర్తుగానూ, అందరూ గుర్తుంచుకునేలాగానూ ఏడాది ముందుగానే కుటుంబాలు కూడబలుక్కుని, సమూహంగా 'గ్రూప్' యాత్రలు కూడా చేస్తున్నారు. స్నేహితులతో ఓడ ప్రయా ణాలు (క్రూజ్), బంధువులతో తీర్థ యాత్రలు కూడా విరివిగా జరు పుకుంటున్నారు ఈరోజుల్లో.

మా అమ్మాయిలిద్దరూ, అల్లుళ్ళూ, మనుమలూ ఏడాది క్రితం నాకు, మావారికి మా వివాహ వార్షికోత్సవ సందర్భంలో, మాపట్ల వారి అభిమానం ప్రకటిస్తూ విదేశయాత్రకి బహుమతి సర్టిఫికెట్లు ఇచ్చారు. దానితో పాటు ఒక షరతు కూడా పెట్టారు. విదేశయాత్ర లకి 'మాత్రమే' వాళ్ళ బహుమతి వాడాలని. అమెరి కాలో కానీ ఇండియా ప్రయాణాలకి ఒప్పుకోమని. వారి తెలివికి అందరం నవ్వుకున్నాం ఆరోజు.

ఇక ఇరవైరెండవ శతాబ్దంలో ఇంకెన్ని మార్పులోస్తాయో ఊహించడం కష్టమే! బహుశా, వ్యయప్రయాసాలకి ఓర్చు కోగలిగే వారు, వినోద యాత్రలకి రాకెట్స్ లో చంద్రలోకయాత్రలు, అంటే భువి–దివి (స్పేస్–ట్రావెల్) మధ్య తిరుగుతుండడం మామూల యిపోవచ్చు.

# పులి వేట

శ్రీ వై. రఘునాథరావు

నేను కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజులవి. ప్రతి ఎండాకాలం శెలవులకి మా పెద్దన్నయ్య ఇంటికి వచ్చేసే వాణ్ణి. మా పెద్దన్నయ్య రైల్వే లో అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ గా పని చేస్తూ ఉండేవాడు. ఆ స్టేషన్ పేరు బినాపూర్. ఖరగ్ పూర్ జంక్షన్ కి ఒక స్టేషన్ ముందు ఉండేది. అక్కణ్ణించి ప్రతివారం ఇద్దరం ఖరగ్ పూర్ వెళ్ళి కూరలు తెచ్చుకునే వాళ్లం. అప్పుడప్పుడు కలకత్తా వెళ్ళేవాణ్ణి. అప్పటికి మా పెద్దన్నయ్యకి పిల్లలు లేదు. పెద్దన్నయ్య వదిన, నేనూ – ముగ్గురమే ఉండేవాళ్ళం. ఇల్లు చిన్నది. రైల్వే బ్రాండు కర్ర కటకటాలు, వెనక వరండా, ఆ వెనక ఒక గది, గది తర్వాత వంటిల్లు. తర్వాత పెరడు. అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లు ముగ్గురు. వీళ్ళ ఇళ్ళు వరసాగ్గా ఉండేవి. ఈ ఇళ్ళకి కాస్త దూరంలో రైల్వే పోర్టర్ల ఇళ్ళు ఉండేవి. మా పెద్దన్నయ్య. డ్యూటీలో షిఫ్ట్స్ ఉండేవి. పగలు, మధ్యాహ్నం, రాత్రి. రాత్రి షిఫ్ట్ ఉండేటప్పుడు వదినా, నేనూ ఇద్దరమే ఇంట్లో ఉండేవాళ్ళం. ఇంట్లో 5 సెల్స్ టార్చ్ లైట్ ఉండేది. రాత్రి డ్యూటీలో పెద్దన్నయ్య రైల్వే స్టేషన్ లో ఉన్నప్పుడు ఇంటికి ఏమైనా ప్రమాదం వస్తే వదిన టార్చ్ లైట్ ను స్టేషన్ మీదికి ఫోకస్ చేసేది. అప్పుడు స్టేషన్ లోంచి అన్నయ్య, ఇద్దరు పోర్టర్లు పరుగెత్తుకుంటూ, కేకలేసుకుంటూ ఇంటి వైపు వచ్చేవారు. ఈ అరుపులు విని చుట్టు పట్ల ఉన్న ఇళ్ళవాళ్ళు కూడా అరుస్తూ కర్రలు తీసుకొని బయటకొచ్చేవారు. అప్పుడు మా ఇంటి చుట్టూ ఎవరైనా దొంగలుంటే వాళ్ళు పారిపోయేవారు. అన్ని ఇళ్ళ వాళ్ళూ ఇదే రొటీన్ అనుసరించేవారు.

ఆ రోజు అమావాస్య. రాత్రి చీకటిలో కటకటాల వెనక వరండాలో మంచంమీద పడుకున్నాను. వదిన గదిలో పడుకుంది. పెద్దన్నయ్య నైట్ డ్యూటీలో రైల్వే ష్టేషన్ లో ఉన్నాడు. అర్ధరాత్రి ఏదో వింత వాసన ముక్కుకి సోకింది. నాకు తెలివొచ్చింది. కటకటా లు ఎవరో గోకుతున్నారు. వింత వాసన జోరుగా ఉంది. హఠాత్తుగా నా నిద్ర మత్తు వదిలిపోయింది. ఆ వాసన ఏమిటో నాకు అర్ధం అయింది. "వదినా" అని పెద్ద కేక వేసేను. గదిలోపలి నుంచి వదిన, "ఏమయింది?" అంది.

"పులీ! పులీ! టార్చ్ లైట్ పట్రా" అన్నాను.

వదిన గది తలుపులు భడాలున తీసి టార్చ్ లైట్ కటకటాల వెనుక వేసింది. మాకు ఓ పది అడుగుల దూరంలో కటకటాల వెనుక రోడ్డుమీద భయంకరంగా నిల్చుంది పెద్ద పులి.

**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

**502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901**
**Tel: (732) 937 5400 Fax: (732) 937 6969** www.cosmicstone.com

***Wholesale distributors of:***

***Slabs & Tiles:***
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

***Tiles:***
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

***New Jersey's Sole Distributor for:***
SILESTONE
*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

ఒక్క సారి ఇద్దరం "షేర్! షేర్!" అని అరవడం మొదలు పెట్టేం. వదిన టార్చ్ లైట్ ని రైల్వేస్టేషన్ మీదికి వేసింది. స్టేషన్ లోపలి నుంచి మా అన్నయ్య, పోర్టర్లూ, ఇళ్ళలోంచి మిగతా వాళ్ళూ – అందరూ పెద్దగా కేకలేస్తున్నారు. చప్పుడు చేస్తున్నారు. ఒక్కరూ బయటి రారు. ఎలా వస్తారు? పెద్ద పులీ, అమావాస్య చీకటీ. తెల్లవారే దాకా ఇద్దరికీ నిద్ర లేదు. మధ్య మధ్య వదిన టార్చ్ లైట్ చీకటిలో వేస్తూండేది. పులి మరి కనిపించలేదు. తెల్లవారిన తర్వాత ఒక్కొక్కరే బయటికి రావడం మొదలు పెట్టేరు. నాకు హై టెంపరేచర్ వచ్చి మూడు రోజులు మంచం ఎక్కేను.

"నువ్వు మరి వరండాలో పడుకోకు. గదిలో పడుకో అన్నాడు పెద్దన్నయ్య.

"బినా పూర్ రైల్వేస్టేషన్ దగ్గర పెద్దపులి కనిపించింది" అని అన్ని వార్తా పత్రికలూ ప్రచురించేయి. బినాపూర్ రైల్వేస్టేషన్ మాష్టరు కలకత్తా హెడ్ ఆఫీసుకి రిపోర్ట్ పంపించేడు.

ఈ సంఘటన జరిగిన వారం రోజులకి పులిని వేటాడడానికి "కూచ్ బిహార్ మహారాజా" వారు వస్తున్నారని కబురందింది. హౌరా మద్రాసు మెయిల్ ఆ రోజు స్పెషల్ హాల్ట్ గా బినాపూర్ లో ఆగింది. రైలు బండీ చివారని ఉన్న మూడు కోచేస్ విడదీసేరు. ఇంజను వచ్చి ఈ మూడు కోచేస్ నీ తీసుకుని గూడ్స్ షెడ్ పక్కన ఉన్న సైడింగ్ లో ఉంచేసింది. తర్వాత ముందుకు పోయి మెయిల్ ని తీసుకొని వెళ్ళిపోయింది. సైడింగ్ లో ఉన్న మూడు కోచెస్ లోంచి కూచ్ బిహార్ యువరాజా వారు, వారి సతీమణి, దివాన్, మిగతా పరివార జనం బయటకు వచ్చేరు.

బినా పూర్ రైల్వే స్టేషన్ మాస్టరు, చిన్న మాష్టర్లు, చుట్టుపట్ల ఉన్న ఊళ్ళ పెద్దలు అంతా స్వాగతం పలికి వచ్చిన వాళ్ళలోని పెద్ద వాళ్ళందరికీ పూల దండలు వేసి స్వాగతం పలికేరు. రైల్వేస్టేషన్ కి ఒక మైలు దూరంలో చదునైన స్థలంలో షామియానాలు వేసేరు. ఆ షామియానాలలో వసతులు, వంటలూ, విశ్రాంతి స్థలాలూ, ఒక సువిశాలమైన పెద్ద డైనిగ్ రూం–అన్నీ చాలా అట్టహాసంగా ఉన్నాయి. నేను ప్రతి రోజూ అక్కడికే పోయి ఆ సిబ్బంది చుట్టూ కాలం గడిపేవాణ్ణి. యువరాజా వారు మూడో రోజున పులి వేటకి బయలుదేరేరు. ఆయన, యువరాణి రెండు ఏనుగుల మీద కూర్చున్నారు. అయిదారు మైళ్ళ దూరంలో అవతల నుంచి ఒక వంద మంది మనుష్యులు డప్పులూ, బూరాలు, తప్పెట్లూ వాయిస్తూ యువరాజాగారి వైపు రావడం మొదలు పెట్టేరు. యువరాజా వారు తుపాకీ పట్టుకుని పులి కోసం నిరీక్షిస్తూ, నిదానంగా ముందుకు చూస్తున్నారు.

ఆ రోజు పులి రాలేదు. మర్నాడు వేటాడే ప్రదేశం మార్చేరు. మర్నాడు కూడా పులి కనిపించలేదు. మర్నాడు సాయంత్రం మూడోరోజు వేటా ప్రయత్నాలు. ప్లానింగ్ జరుగుతు న్నాయి. నాకు బాగా ఆశాభంగం కలిగింది. నిరాశతో రైల్వే స్టేషన్ కి వచ్చేసేను. మద్రాసు హౌరా ఎక్స్–ప్రెస్ ట్రెయిన్ రాత్రి ఎనిమిది గంటలకి బినాపూర్ మీదుగా వెళుతుంది. బినాపూర్ లో ఆగదు. అందుచేత కేన్ తో చేసిన ఒక హూప్ కి టోకెన్ కడతారు. ఆ హూప్ ని ఔటర్ సిగ్నల్ దగ్గర ఒక పోల్ కి వేళాడకడతారు. ఎక్స్ ప్రెస్ ట్రెయిన్ పోతున్న సమయానికి ఒక కాగడాని వెలిగించి పోర్టర్ టోకెన్ ని వేలాడ కట్టిన పోల్ దగ్గర నిల్చుంటాడు. ఆ వెలుతురులో ఎక్స్–ప్రెస్ ట్రైన్ డ్రైవర్ తన చేతితో టోకెన్ హూప్ ని చిక్కించుకుంటాడు.

ఆరోజు సాయంత్రం పోర్టర్ గంగులీకి ఈ డ్యూటీ పడింది. గంగులీ సాయంగా నన్ను కూడా రమ్మన్నాడు. 'సరే' అన్నాను. ఇద్దరం హూప్ నీ, కాగడాని, అగ్గిపెట్టెని తీసుకుని ఔటర్ సిగ్నల్ కాబిన్ వైపు బయలు దేరేం. అసుర సంధ్యాసమయం. సూర్యుడు పశ్చిమదిశ వైపు అస్తమిస్తున్నాడు. ఆకాశంలో పక్షులన్నీ కేక వేసు కుంటూ బారులుగా వాటి గమ్యం వైపు పోతున్నాయి. ఇద్దరం కబు ర్లు చెప్పుకుంటూ కాబిన్ ని చేరుకున్నాం. కాబిన్ బాగా ఎత్తుగా ఉంది. కాబిన్ కి ఇనప మెట్లు నేల మీది నుంచి ఉన్నాయి. మెట్లెక్కి ఇద్దరం కాబిన్ లోకి వెళ్ళాం.

ఎక్స్ ప్రెస్ ట్రైన్ రావడానికి ఇంకా గంట టైం ఉంది. మా చుట్టూ అడవి. రైల్వే స్టేషన్ ఒక అరమైలు దూరంలో మసక మసగ్గా కనిపిస్తోంది. గంగులీ ఒక బీడీ వెలిగించుకున్నాడు. సూర్యుడు అస్తమించేడు. మా చుట్టూ ఉన్న వాతావరణం నారింజ రంగులోంచి క్రమంగా చీకటిగా మారుతోంది. హఠాత్తుగా ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ చెట్ల మీది పక్షులన్నీ కోలాహలంగా ఎగిరి పోతున్నాయి. కాబిన్ కి ఎదురుగా ఉన్న అడవి లోని చెట్ల లోంచి ఏవో జంతువులు పరుగెడుతున్న అలజడి. కొన్ని క్షణాలలో ఆ చెట్లలోంచి పరుగెత్తుకుంటూ వచ్చింది ఒక దుప్పి. అ అదృశ్యం

వర్ణనాతీతం. ఆ మసక చీకట్లో దాని కొమ్ములు భగవంతుడి అపూర్వసృష్టికి ఒక తార్కాణంగా నా కళ్ళకి సాక్షాత్కరించేయి. ఆ దుప్పి రాజసంగా తల ఎత్తి కొన్ని క్షణాలు నిల్చుంది. దానికి ఎదురుగా మేమున్న కాబిన్ కనిపించింది. నేను పరుగులెత్తు కుంటూ వెళ్ళి కాబిన్ తలుపు బార్లా తీసేను. దుప్పి మరి సందేహిం చ లేదు మెట్లన్నిటినీ ఎక్కుతూ మా కాబిన్ లోకి దూరింది. నేను కాబిన్ తలుపు వేసేసేను.

అంతే! గుండెల్ని చీల్చే "గాండ్రు గాండ్రు " మనే అరుపు తో అడివి లోంచి మా కాబిన్ వైపు పరుగుపరుగున వచ్చింది పెద్ద పులి. దుప్పికోసం నలువైపులా చూసింది. కాబిన్ లో దుప్పి భయంతో హడావిడిగా డెక్కల చప్పుడు చేస్తోంది. పెద్ద పులి కాబిన్ మెట్ల దగ్గరికి దూకుడుగా వచ్చింది.

"కాగడా వెలిగించు" అన్నాను గంగులీతో. గంగులీ నోట్లో ని బీడీ అలాగే ఉండి పోయింది. ఒక్కసారి తేరుకుని కాబిన్ లోని కిరసనాయలు డబ్బాలోని కిరసనాయిల్ని కాగడా మీద పోసి అగ్గిపెట్టెతో కాగడాని వెలిగించేడు. కాబిన్ కిటికీ లోంచి మెట్ల మీద కెక్కుతున్న పెద్ద పులికి కాగడా చూపిస్తూ ఇద్దరం కేకలెయ్యడం మొదలు పెట్టేం. పులి కాగడాలోని మంటకి భయపడి మెట్ల మీద నుంచి కిందకి దిగిపోయింది. అక్కడ కూర్చుంది. గంగులీ రైల్వేస్టేషన్ కి ఫోన్ చేసేడు. రైల్వే స్టేషన్ నుంచి అన్ని స్టేషన్ లకీ ఈ కబురు తెలియచేసేరు. యువరాజాగారి కాంప్ లో ఫోన్ లేదు.

ఆ చీకట్లో సైకిల్ మీద అక్కడికి ఎవరు వెళతారు" ఎవరూ సాహసించి వెళ్ళలేదు. కాబిన్ లో ఉన్న మా ఇద్దరికీ స్టేషన్ నుంచి ధైర్యంగా ఉండమని అంతా హెచ్చరిస్తున్నారు. కాని కాబిన్ కి ఎవరూ రాలేదు. హౌరా ఎక్స్ ప్రెస్ కి ఈ కబురు పంపించేరు. ఎక్స్ ప్రెస్ ట్రైన్ అవుటర్ సిగ్నల్ దగ్గర టోకెన్ లేనందువల్ల ఖాళీగానే వెళ్ళి పోయింది. ఇంజన్ కూత జోరుగా చాలా దూరం వరకూ చేసే డు డ్రైవరు. పులి మాత్రం అక్కడి నుంచి కదలలేదు.

కాస్సేపటికి కాగడా ఆరిపోయింది. కాబిన్ లో మేము, దుప్పి – కాబిన్ కిందని పులి – రాత్రంతా మా ఇద్దరికీ నిద్ర లేదు. మధ్య మధ్య పెద్ద పులి గాండ్రిస్తోంది. తెల్ల వారు ఘామున ఎప్పుడో నాకు నిద్ర పట్టేసింది. నేను కళ్ళు విప్పేసరికి కాబిన్ లోకి వెలుతురు వచ్చింది. తెల్ల వారిం ది. కాబిన్ కిటికీ లోంచి బయటికి చూసేను. పెద్ద పులి లేదు. రాత్రి ఎప్పుడు వెళ్ళిపోయిందో! మరో గంటకి స్టేషన్ నుంచి పెద్దన్న య్య. మరికొందరు మనుష్యులు కర్రలు పట్టుకొని చప్పుడు చేసుకుంటూ కాబిన్ లోకి వచ్చేరు.

ఆ రోజు అందరూ కలిసి ఒక లారీ సంపాదించేరు. లారీ లో దుప్పిని గొలుసువేసి కట్టేరు.నాకూ గంగులీకి రెండు పూల దండలు వేసేరు. మా ఇద్దర్కీ రెండు కుర్చీలు వేసి కూర్చోబెట్టేరు. తప్పెట్లూ, తాళాలతో ఊరేగింపు రైల్వేస్టేషన్ నుంచి బయలు దేరి యువరాజాగారి కాంప్ దాకా వెళ్ళింది. యువరాజావారు మా ఇద్దరితో షేక్ హాండ్ చేసి మాకు స్వీట్స్ ఇచ్చేరు. యువరాజా గారి సిబ్బందిలోని కొందరు ఆడవాళ్ళు దుప్పి మెడలో పూలదండ వేసి దుప్పికి హారతి
ఇచ్చేరు.

యువరాజాగారు మర్నాడు రాత్రి పెద్ద డిన్నర్ పార్టీ ఏర్పాటు చేసేరు. ఆ పార్టీకి పెద్ద పెద్ద వాళ్ళందరికీ ఆహ్వానాలు పంపించేరు. నన్నూ, గంగులీని స్వయంగా మా వీపులు తట్టి తప్పకుండా రమ్మన్నారు. బినాపూర్ రైల్వే స్టాఫ్ అందరికీ అహ్వా నాలు అందేయి. వదినె పార్టీకి రాలేదు. నేనూ, పెద్దన్నయ్య వెళ్ళేం.

ముందు రెండుగంటలు వినోద కార్యక్రమం సాగింది. విందుకు వచ్చిన పెద్దలంతా మద్యపానాలు, అల్పాహారాలు కానిస్తూ ఉంటే గాన కచేరీలు, నృత్యాలు ప్రదర్శనలు జరిగేయి. ఈ కార్య క్రమం అయిన తర్వాత యువరాజావారు స్టేజ్ మీదకు ఎక్కేరు. ఆయన పార్టీకి వచ్చిన పెద్దలకూ, పిన్నలకూ స్వాగత వచనాలు పలికేడు. తర్వాత నన్నూ, గంగులీని "పెద్ద పులి నోట్లోంచి దుప్పిని రక్షించిన ధైర్యశాలులు" అని పొగిడేడు. చివరికి, "మీరందరూ ఎదురు చూస్తున్న విందు భోజనం తయారుగా ఉంది – ఎంజాయ్" అని స్టేజ్ మీద నుంచి దిగి పోయేడు.

అందరూ చప్పట్లు కొడుతూ ఉంటే జనాల మధ్యను ఏర్పాటు చేసిన కారిడార్ లోంచి ఒక పొడుగాటి డిన్నర్ టేబుల్ ని తోసుకుంటూ నలుగురు యూనిఫాం వేసుకున్న మనుష్యులు జనాల మధ్యకు వచ్చేరు.

ఆ డిన్నర్ టేబులికి ముందుగా ఒక ఎత్తైన స్టూల్ మీద ఒక ముఖమల్ గుడ్డ మీద నరకబడ్డ దుప్పి తల ఉంది.

(ఆంధ్ర పత్రిక సౌజన్యంతో)

# శ్రీ త్యాగరాజ స్వామి

**అంబటి ప్రణతి, న్యూ జెర్సీ**

"సంగీతం" అనే పదం విన్నప్పుడు, చాలా మందికి గుర్తు వచ్చే వ్యక్తి శ్రీ త్యాగరాజస్వామి. శ్రీ త్యాగరాజస్వామి జననం సంగీత లోకమునకు ఒక కొత్త శకారంభము. సంగీతానికి ఎంతో అందించిన గొప్ప వ్యక్తి. సంగీతం నేర్చుకోని వాళ్లకి కూడా శ్రీ త్యాగ రాజస్వామి వ్రాసిన పంచరత్న కీర్తనలు పరిచయం అయ్యి, ఆయన యొక్క గొప్పతనము తెలుసుకుంటారు. ఆయన పుట్టి 415 సంవత్సరాలు అయినా, ఈ రోజు కూడా ఆయన గురించి తెలియని వారు లేరు. ఆయన చేసిన రచనలు కదళీఫల పాకము అని అంటారు. కదళీఫల పాకము అనగా చాలా తేలికగా అర్ధ మయ్యే భాషతో ఉన్న రచనలు. ఆయన సంగీత త్రిమూర్తులలో ఒకరు. శ్రీ త్యాగరాజస్వామిది కర్నూలు జిల్లా, కంభము తాలుకా, కాకర్ల అను గ్రామము. వారి ఇంటిపేరు కాకర్ల వారు. దీని గురించి "నౌకాచరిత్ర" లో "కాకర్లాబుధీ చంద్రుడు శ్రీకరుడగు త్యాగరాజు" అని వారే వ్రాసిరి. వీరిది భరద్వాజస గోత్రము. ఆయన తండ్రి రామబ్రహ్మం గారు. తల్లి పేరు సీతమ్మ. 1767 మే నాల్గవ తేదీ వైశాఖ శుద్ధ షష్టి సోమవారము నాడు పుష్యమి నక్షత్రము నందు జన్మించిరి. శ్రీ త్యాగరాజస్వామి వాగ్గేయకారుడు. జీవితం రామసే వలో గడిపి, జనవరి ఎనిమిది అనగా పుష్యబహుళ పంచమినాడు రామునిలో ఐక్యమొందారు.

శ్రీ త్యాగరాజస్వామి వారి సంగీతము కాకుండా, ఆయన సంగీతములో ఉన్న భక్తి భావము నన్ను ప్రేరేపించింది. ఆయన "నా జీవాధార" అనే పాటతో చనిపోయిన వారిని బ్రతికించారు. "తెర తీయగరాదా" అనే పాటతో తిరుపతిలో స్వామివారి ముందర ఉన్న తెరను దానంతట అదే పడిపోయేలా చేసారు. ఇవి కొన్ని సంఘట నలు మాత్రమే. ఇవి విన్నప్పుడు, సంగీతముతో ఏమైనా సాధించ వచ్చునని నేను తెలుసుకున్నాను. సంగీతమంటే మరింత అభిమానము పెరిగింది. ఇప్పుడు, నేను పాడిన పుడు భక్తి మరియు భావముతో పాడుతాను. ఆయన సంగీతము మరియు జీవిత చరిత్ర నన్ను ఎంతగానో నా సంగీతములోను మరియు నా జీవితం లోను స్పూర్తిని కలిగించాయి.

శ్రీ త్యాగరాజస్వామి వారి రచనలలో ప్రముఖమైనవి పంచరత్న కీర్తనలు. ఈ కీర్తనలు ఘనరాగ పంచకములో రచించా రు. అవి జగదానందకారక, దుడుకుగల, సాధించనే, కనకన రుచిరా, మరియు ఎందరో మహానుభావులు. ఇవి కాక, దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సాంప్రదాయ సంకీర్తనలు కూడా రచించారు. వీరి రచనలలో తెలుగుదనము, సాంప్రదాయము ఉట్టిపడతాయి. వారి కీర్తనలలో వేదోపనిషత్తుల యొక్క సారము నిండి ఉంటుంది. ఆయన కీర్తనలలో ఎన్నో శబ్దాలంకారములు, అనుప్రాసలు ఎంతో సామర్ధ్యముతో వాడారు. ఆయన అపూర్వ మరియు నూతన రాగాలలో రచనలు చేసారు. ఆయనకు తోడి రాగమంటే ఎంతో ప్రీతి. ఆయన యొక్క ముద్ర స్వనామము (త్యాగరాజు).

శ్రీ త్యాగరాజ స్వామి సంగీత ప్రపంచంలో "న భూతో న భవిష్యతి" అనే నానుడికి నిదర్శనం. అంటే, సంగీత ప్రపంచంలో, అటువంటి వ్యక్తి మునుపు లేరు, ఇక ఉండరు. ఆయన రచనలు తెలుగులో ఉన్న అందాన్ని చూపించాయి. భక్తి భావము, వేదాంతసారము, ఆయనకి చాలా విషయాల మీద ఉన్న పరిజ్ఞా నము కనపరిచాయి. ఇహములోనే పరము సాధించటానికి శ్రీ త్యాగరాజ కీర్తనలు మంచి సాధనము. ఆయన సంగీతము విని ఎవరైనా మైమరచి పోతారు.

సంగీతములో త్యాగరాజు నా ఆరాధ్య దైవము.



చి. అంబటి ప్రణతి న్యూ జెర్సీలో నార్త్ బ్రన్స్విక్ నగరం లో నివసిస్తుంది. పదవ తరగతిలో ఉన్న తను, భవిష్యత్తులో ఒక వైద్యురాలు కావాలని అభిలషిస్తోంది. తెలుగులోనే కాక హిందీ,సంస్కృత భాషలలో ప్రావీణ్యం సంపాదించుకుం ది. కర్ణాటక సంగీతంలో రుచి ఉన్న ప్రణతి పలుచోట్ల పాటలు పాడి పెద్దల ప్రశంసలు పొందింది.

## Sankranthi Celebrations

Dhruti Kamarasu, NJ

On Sunday, January 29th 2017, the Telugu Fine Arts Society (TFAS) have hosted a Sankranthi celebration in Sri Venk-ateswara Swami temple in New Jersey. Many schools performed, including dancing, singing and dramas. As the schools were performing, there were muggu, Telugu speaking, fancy dress and many more cultural contests were taking place.

I would like to thank Renu Tadepalli garu (TFAS Youth Chair) for giving me the opportunity to be a member of the TFAS youth committee along with Deepthi Grandhi, Adithya Rachakulla, Anish Aluru, Sivani Divakarla, Aakash Rao and Tarika Yellaula.

For a month prior to the celebration, we researched and created a presentation on Padma Vibhushan Balamurali Krishna garu and presented it during the program. The audience enjoyed the presentation and we earned a positive response. I also had the opportunity to emcee the program along with other youth committee members which was a great experience.

I would like to thank TFAS for hosting a great event and resembling Sankranthi, just as they celebrate it in India, for us children who live in America








**Bayshore Ophthalmology, LLC**





**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource

**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

We Offer CareCredit Low Monthly Payment Plans

*719 North Beers Street • Holmdel*
**732 264 6464**

Like us on Facebook

# రోషన్ లాల్

మనవంతా వ్యాపార యుగంలో ఉన్నాం. వ్యాపార దృష్టి, కాస్తంత తెగువా వున్న మనుషుల ముందు పాండిత్యం, ప్రతిభగల మనుషులు ఎందుకూ పనికి రాకుండా పోతున్నారు. వ్యాపార దక్షతతో రాళ్ళ నుంచి రత్నాలను పండించుకున్న వారి కథలు మనం వింటూనే వుంటాం.

ధీరూబాయి(రిలయన్స్) అంబానీ, కర్సన్ భాయి(నిర్మా) పటేలు గురించి మీరు వినే ఉంటారు. కానీ రోషన్ లాల్ పేరు మాత్రం యింకా మీ చెవి కొచ్చి ఉండదు! మీ కోసం – జేమ్సు జాయిస్ కి క్షమాపణలు చెప్పుకుంటూ – ఆ యువ వ్యాపారవేత్త యొక్క రూపురేఖా విలాసాలను వర్ణించనీండి.

నాకున్న కొద్ది మంది పరిచయస్తుల్లో రోషన్ లాల్ ఒకడు. అతనికున్న కోరికల్లా ఒక్కటే. వ్యాపారలోకంలో ఓ ధృవతారగా నిలిచిపోయేలా చెక చెకా పెద్దవాణ్ణయి పోవాలన్నది. ఐతే, మనిషిని ఈడ్చి తన్నితే ఐదుపైసల బిళ్ళరాలదు. తనకున్న బ్రహ్మాండమైన బుర్ర నుపయోగించి ఓవెలుగు వెలగాలని అతని తాపత్రయం.

అలవాటుగా మా యింట్లో కూర్చుని శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాను ఓ సాయంత్రం పూట. ఆ సమయంలో రోషన్ లాల్ వచ్చి నాముందు ప్రత్యక్షమయ్యాడు. అతగాడి ముఖం చూస్తే నా కనిపించింది. బహుశా! “యురేకా” అవస్థలో పడ్డ అర్కిమిడీసు ముఖం కూడా యిలాగే వెలిగి ఉంటుందని.

“రమేష్! నాకో బ్రహ్మాండమయిన ఆలోచన వచ్చింది. ఆచరణలో పెడితే ఓ ఊపు ఊపి వదులుతుంది. పళ్ళు కుట్టుకునీ పుల్లల కర్మాగారం ఆరంభిద్దామనుకుంటున్నాను” అని చెప్పి ఉత్కంఠను రేకెత్తించే ఉద్దేశంతో ఓ అర నిముషం ఆగి తిరిగి చెప్పడం మొదలెట్టాడు.

“నాకు తెలుసు! ఈ మాట విని, నువ్వు దిమ్మెత్తిపోతావని! ఆలోచిస్తే నీకే తెలుస్తుంది.  మన సిటీలో చెప్పుకోతగ్గ హోటళ్ళు వందకు పైగా ఉన్నాయి కదా? కనీసం హోటలుకు వంద మంది కష్టమర్సు వేసుకో. కష్టమరుకొక పళ్ళు కుట్టుకునే పుల్ల చొప్పున సంవత్సరానికి ముప్పయ్యారు లక్షల యాభైవేల పుల్లలు అవసరం అవుతాయి. కనీసధరని పుల్ల పది పైసల కమ్మినా – మూడులక్షల అరవైఅయిదు వేల రూపాయలు సంవత్సరాదాయం ఖాయం” అన్నాడు.

“కానీ”

“రమేష్! నీ కానీల్ని పరకల్నీ పక్కన పెట్టు సుమతీ శతక కారుడేమన్నాడు? ‘ఎప్పటికెయ్యది ప్రస్తుతమగునప్పటికా మాటలాడు వాడు ధన్యుడు సుమతీ!’ అన్నాడు. నా ఆలోచనకింత ధన్యత ఎందుకు చిక్కిందో తెలుసా? ఇప్పటికియ్యది ప్రస్తుతము కనుకనే నయ్యా రమేష్! వట్టి మాటలు కాదు; అంతా పకడ్బందీగా ప్లాను చేసాను. మన ఈ సరకుని మార్కెట్టులో ఎలా ప్రవేశపెట్టాలి వగైరా వగైరా అంతా రాసి పెట్టి ఉంచాను. మన బ్రాండు పేరేమిటో తెలుసా? “టైటాన్”! మెరుపుల్లాంటి ప్రకటనలు టీ.వీ లో గుప్పించి సరుకును జనాల మీదకు వదులుతావన్న మాట. అబద్ధాల్ని కుడా పెద్దవాళ్ళు చెప్తే జనాలు కొట్టిపారెయ్యలేరు. నా ప్రాడక్టుని మెచ్చుకుంటూ ఓ ప్రకటన ఇవ్వడానికి సునీల్ గవాస్కర్ ని పట్టుకుంటాను. సన్నీ మన టైటాన్ పుల్లతో పళ్ళు కుట్టుకుంటూ ఉండగా – ఇంగ్లీషులో ఓపతాక శీర్షిక వెలుగుతుంది. ‘క్లాష్ ఆఫ్ ద టైటాన్స్!’ “ఎలా ఉందీ ఐడియా? అద్భుతంగా లేదూ?” అనడిగి, నా జవాబు కోసం ఎదురుచూడకుండా (అతగాడికది అలవాటే) తనే చెప్పుకుంటూ పోయేడు.

“మరో ప్రకటన! ఓ సుందరాంగుడు–అతణ్ణి కొరుక్కు తినేసేలా చూస్తూ కావలించుకు నిలబడ్డ యిద్దరు అర్ధనగ్న సుందరీ మణులు–ఇంగ్లీషులో ప్రకటన–“టైటాన్ టూత్ ప్రిక్ – ది మార్క్ ఆఫ్ ఏ మేన్!” ఆడవాళ్లను ఆకట్టుకునే ప్రకటనను కూడా ఆలోచించి పెట్టాను. క్యాండిల్ లైటు డిన్నర్ వాతావరణం చూపిస్తాం. హుందాగా ఓ అందగాడు నడుచుకుంటూ వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర తన ఎదురుగా కూర్చున్న ఓ అందమైన యువతి కళ్లల్లోకి గోముగా చూస్తూ – ‘టైటాన్ టూత్ ప్రిక్’ ప్యాకెట్టుని బహూకరిస్తాడు. ఆమె అపురూపంగా అందుకుని సంభ్రమంగా కళ్ళు చికిలిస్తుంది. వెనుక నుంచి మంద్ర స్థాయిలో ఓ మగ గొంతు వినిపిస్తుంది – ఇంగ్లీషులో – “టైటాన్ టూత్ ప్రిక్’ – గిఫ్ట్ ఫర్ సమ్ వన్ యూ లవ్ !”

"సరే – మదుపు సంగతేవిటి ?" అన్నాను.

"గాడ్ ఫాదర్" లో మెర్లాన్ బ్రాండో లా పోజు పెట్టి, సెలవిచ్చాడు రోషన్ లాల్.

" ఆమాత్రం నాకు తెలీదూ? ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం అయిపోయింది. దీనిని పెట్టుబడిసంస్థల ముందుపెట్టడమే తరువాయి. మదుపుపెట్టడానికి రెక్కలుకట్టుకు వచ్చివాల్తారు ఇన్వెస్టర్సు. ఇలాంటి అవకాశం కావాలంటే మళ్ళీ దొరుకుతుందా?" రమేష్! ఇప్పుడిప్పుడే రంగంలోకి దిగుతున్నా. కాస్తంత మార్కెట్టులో నిల బడనీ. ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు. త్వరలో విదేశీ మార్కెట్ల లో నా సరుకుని నింపెయ్యనూ? ఇంతవరకూ నువ్వు బడా బడా బట్టల మిల్లు యజమాన్ల పేరే విన్నావు. త్వర లోనే ' ది టూత్ ప్రిక్ టైటాన్, రోషన్ లాల్" గురించి ప్రపంచమంతా చెప్పుకుంటుంది" అని చెప్పేసేసి, చక్కా పోయేడు మార్కెట్టులోకి.

సరిగా ఓ నెల తర్వాత కనిపించాడు. మొహం వేలాడేసుకుని. "ఏమయింది ?" అన్నాను.

వర్థి వాజమ్మలతో నిండిపోయిందీ ప్రపంచం. బంగారం లాంటి బిజినెస్ అర్థం చేసుకోగల మనిషి లేకుండా పోయేడు. ఓ పెగ్గు లేని గాడిద అన్నాడు కదా– ఈ ప్రాజెక్టు రిపోర్టుకి నిప్పు పెట్టీ! నిప్పుపెట్టి నేనిస్తాను. తర్వాత తిన్నగా పోయి, మీ బుర్రనో మారు ఏసైకియాట్రిషియన్ కైనా చూపించుకోండి". జాలిగా మూలిగాను నేను.

"సర్లే. ఈ స్కీము పోతే పోయింది. నా బుర్రలోకి మరో స్కీము వస్తూంది. షూ లేసుల తయారీ ..."

అంటూ మొదలెడుతూంటే, ఇప్పుడే వస్తానంటూ తప్పించుకుని నెమ్మదిగా అక్కణ్ణుంచి జారుకున్నాను. లేకపోతే 'టూత్ – ప్రిక్ టైటాన్' ప్రాజెక్టు రిపోర్టు మసిలోంచి "ఫోనిక్స్' విరాట్‌మూర్తిలాటి ఓ షూ లేస్–సుల్తాన్ ని లేపి చూపించేస్తాడు!

ఓరి బాబోయ్! వాడా? రోషన్ లాల్ !!

## అప్సరాబాసం

**కీ.శే. శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ**

ఒక అర్ధరాత్రి గోపాళం సత్తిరాజు లక్ష్మీనారాయణ, రవణ గార్ల దగ్గరకొచ్చి; "ఏవండోయ్ బుడుగు కనిపించడం లేదు. మీ దగ్గరికి కాని వచ్చాడా?" అని అడిగాడు.

బుడుగు సృష్టి కర్తలిద్దరూ ఆశ్చర్యపోయి "లేదే" అన్నారు. "ఏమిటో ఈ మధ్య ఇక్ష్వాకులకాలంనాటి ప్రైవేటు మాష్టార్లు నాకొద్దు అంటూ కలవరిస్తున్నాడు లెండి. ఏదో ప్రైవేటు మాష్టారు తన్ని ఉంటాడు. అందుకే ఇలా కలవరిస్తున్నాడు అనుకున్నాం. కాని ఇలా మాయమై పోతాడనుకోలేదు. వాళ్ళమ్మ రాధ తెగ బాధపడి పోతోంది. మీరొచ్చి కొంచెం చెప్తే గాని నెమ్మది పడదు" అంటూ వా పోయాడు గోపాళం. "సర్లెండి పదండి" అని 'బుడుగు ఏమైపోయాడా?' అన్న ఆతృతతో గోపాళం ఇంటి కెళ్ళారు ఇద్దరు సృష్టి కర్తలూ.

"అలా చెప్పాపెట్టకుండా ఎక్కడకీ వెళ్ళడే ?" అంటూ బుర్ర గోక్కున్నారు రవణగారు, ఇంటి నలుమూలలా వెదుకుతూ. అప్పుడు ఆయనకి ఎదురుగా టేబిలు మీద బుడుగు పలక కనిపించింది. దాని మీద ఏదో గజిబిజిగా రాసుంది.

శ్రీ రవణ గారికి

ఈ మధ్య మీరు నన్ను అశ్రద్ధ చేసారు. ఎందుకంటే నా గురించి, మీ ఎడ్యుకేషన్ పాలసీ ఏం బాగు లేదు. ఇంతమంది ప్రైవేటు మాష్టార్లని పెట్టేరు. అందరూ ఇక్ష్వాకుల కాలం నాటి వాళ్ళే, నా చెవిని వాళ్ళిష్టం వచ్చినట్టూ మెలి పెట్టడానికి, ఇదేం ఇండియన్ కాంష్టిట్యూషనా? ఏమిటి ? అంచేత నేనాడుకుంటుండగా, నా పై పితూరీలు చెప్ప కుండా, మళ్ళీ నేషనల్ టెలివిజన్లో, ట్వెంటీ ఫస్ట్ సెంచరీ విషయాన్ని ప్రైవేటు చెప్పాలి! వాడు పదహారణాల ఆంధ్రుడై ఉండాలి. ఎందుకంటే ఈ దేశంలో, ఎవడు ఎప్పుడు ప్రైమ్ మినిష్టరు అవుతాడో తెలీకుండా ఉంది. నేను కోరిన వాణ్ణి తీసుకురండి. అంటే అదే మోడ్రన్ గిరీశం. ఎందుకంటే గిరీశం ఎప్పుడూ మోడ్రనే! ఎందుకంటే వాడంతటి వాడు వాడు! నా అంతటి వాడు నేను! ఇది నా ఎడ్యుకేషన్ పాలసీ.

ఇట్లు – మీ రౌడీ రాస్కెలు బుడుగు




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

ఆ ఉత్తరం చూసి సృష్టికర్తలు ఇద్దరూ బుర్ర తడుముకున్నారు. 'అలాంటి వాడ్ని సృష్టించాక, ఆ బుర్రల మీద ఏం మిగులుతా యిలే', అనుకున్నాడు గోపాళం లోలోపల. అయినా బుడుగు ఇంతటి పెద్ద సమస్య తెచ్చి పెడతాడనుకోలేదు. సృష్టికర్తలిద్దరూ నండూరి వారిని సలహా అడిగారు. ఆయన చిరునవ్వు నవ్వి "సాహి త్యంలో మీ వాడు 'ఒరాంగోటాన్' లాంటి వాడు, గిరీశం ఆంధ్రా ఛార్మింగ్ డార్లింగూను. కాబట్టి ఇద్దరిదీ 'నేచురల్ సెలెక్షన్'. ఇంకే మీ సంకోచించవద్దు అప్పురాబాసానికి ముహూర్తం పెట్టేయండి" అంటూ సెలవిచ్చారు. ఆ విధంగా ముహూర్తం సెటిలయి బుడుగు ఇంటికి వచ్చేసరికి గుమ్మంలో చుట్ట తాగుతూ, అరమోడ్పు కన్నుల తో ఎదిరింట్లో రెండు జెళ్ళ సీతని, చూస్తూ కనిపించాడు గిరీశం. బుడుగుకి కోపం వచ్చింది. 'ఏమోయ్ గిరీశం, నువ్వు నాకు పాఠాలు చెప్పడానికి వచ్చావా? లేక బాబాయ్ కెరీర్ పాడు చేయడానికి వచ్చావా?" అని అడిగేసేడు.

దానికి డంగై పోయి, బామ్మగారిలా "హోరి బుడుగా! ఏదో ఆ అమ్మాయి రెండు జెళ్ళు వేసుకుంటేనూ" అని నసిగాడు. చెప్ప ద్దూ గొప్పగా కోపం వచ్చేసింది బుడుగుకి. "ఆ రెండు జెళ్ళూ బాబా యివే. కొత్త కొత్త ఆశలు పెట్టుకోకు, లేకపోతే విశినాధం పలకల్లా ఫ్రేముల్లో కూడా మిగలవు. ఆ!" అని వార్నింగ్ ఇచ్చేసాడు.

"చూడు మిష్టర్ బుడుగూరావ్ నన్ను నండూరి వారు సజెష్ట్ చేసేరు కాబట్టి, మనం మొదటిపాఠాలుగా మన జాతి గురిం చి ఎడ్యుకేట్ అవుదాం! ఏమంటావ్" అంటూ లంక పొగాకు చుట్ట ఆనందాన్ని గదంతా నింపేసాడు. ఆ పొగతో బుడుక్కి దగ్గు వచ్చింది.

"మిష్టర్ గిరీశం , నువ్వు బావున్నావ్, నీ చుట్ట బావుంది. కాల్చే విధానం బావుంది. కానీ ఈ పొగే బావులేదోయ్.. కాల్చ కుండా చుట్ట నోట్లో పెట్టుకోలేవూ? చుట్టలకి చుట్టలూ కలిసొ స్తాయి. ఆరోగ్యానికి ఆరోగ్యామూ కలిసి వస్తుంది. అంతేకాదు నీ గురించి ముళ్ళపూడాయన బోల్డు చెప్పేసాడు. నీ దగ్గర జాగ్రత్తగా ఉండమని లేకపోతే రాష్ట్ర గవర్నర్లు, గవర్నమెంటును మార్చేసిన ట్టు, నువ్వు బుర్రలు మార్చేస్తావని. సర్లే ఇను నాకు ప్రైవేటు చెప్పే ముందు, నిన్ను నేను కొన్ని ప్రేస్నెలడుగుతాను ... ఇంటర్వ్యూ లేందే ప్రైవేటు మాష్టరేంటి! జాటర్ ఢమాల్!" అన్నాడు కోపంగా బుడుగు. "ఇలాంటి మాటలంటేనే నాకు కోపం వస్తుంది. ఇది బేస్ ఇన్ గ్రాటిట్యూడ్, నాతో మాట్లాడ్డమే పెద్ద ఎడ్యుకేషను . ఈ చుట్టే నా ఇన్ స్పిరేషను. ఈ పొగే నా రెస్పిరేషను. ఆల్ రైటు ఏమడుగు తావో అడుగు" అన్నాడు గిరీశం కంగారుగా, పూట గడిచే ఏర్పా టు తప్పిపోతుందేమో అని.

బుడుగు: నీకు గోళీ కాయలాడ్డం వచ్చా?

గిరీశం: యస్, మొన్న వొలంపిక్స్ లో, బ్రాంజ్ మెడలు వెయ్యోవంతులో తప్పిపోయింది.

బుడుగు: నీకు "క" బాష వచ్చా?

గిరీశం(లౌక్యంగా): "నీ దగ్గర నేర్చుకుంటా!"

బుడుగు: "నీకు జట్కా బండి తోలడం వచ్చా?"

గిరీశం : "ఓ! బండిలో సరుకుని బట్టి, జట్కాని దారి తప్పించేయడం కూడా వచ్చు. కావాలంటే, అగ్నిహోత్రంగారిని అడుగు. అయ్యా బుడుగుగారూ, మీరు మీ పక్కింటి పిన్నిగారి ఇం ట్లోంచి, ఆవిడకి తెలియకుండా, ఫలహారం పట్టుకొచ్చినట్టు, అగ్ని హోత్రం గారికి తెలియకుండా వారింట్లోనుండి, యంగెష్ట్ బ్యూటి ఫుల్ విడోని పట్టుకొచ్చా! కావాలంటే ఆంధ్రుల్ని అడగండి!"

బుడుగు : "సరే కాని నాకు ప్రైవేటు చెప్పిన ఆఖరి మాస్ట రు 'బ' కొమ్మిస్తే 'బు' — బుడుగు మంచి వాడు అని మూడు సార్లు అన్నాడు. తెలుసా! అఫ్ కోర్స్ దానికి నేను చాల కష్టపడాల్సి వచ్చిందనుకో!"

గిరీశం : "ఓహో! అంతేనా బుడుగు వారికి తెలీదు గాని.. "ఇంతింతై బుడుగంతై మరియు దానింతై సాహిత్య వీధిపై నంతై, ఆంధ్రావానిన్ పోకిరి చేష్టలన్ బ్రహ్మాండాంతర సంవర్ధియై" అని భాగవతకారుడు నీ గురించి ఎప్పుడో చెప్పాడు.

బుడుగు: "సర్లే బాగానే ఉన్నట్లుగా ఉంది. రేపడ్నించి రా బామ్మ చాపేస్తుంది."

గిరీశం(స్వగతంలో): "హా హతవిధీ ! పూర్వం ఆకాశం బున నుండి శంభుని శిరంబు అందుండి అస్త్రాద్రి ... అని భర్తృ హరి శలవిచ్చినట్టు. వయారివంపుల మధురత్వపువాణి ఓణీ చాటు నుండి, లేడి కన్నుల బుచ్చెమ్మ వడిలోకి, శృంగార భరితంబైన బుచ్చెమ్మ వడి నుండి, లుబ్ధాంధుడైన అన్నగారి చావడికిన్, అచట నూ స్థిరుండ గాక, సౌజన్యరావు పాల బడితి. అచటన్ నిలువక ఈ బుడుగు కున్ చిక్కితిన్ — ఔరా ఎంతటి చోద్యమో కదా, లౌకిక శిఖామణి యైన గిరీశుం సంపాతముల్ !" — అని వాపోయాడు.

# ఆహ్లాదకరంగా జరిగిన న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి సంక్రాంతి సంబరాలు

శ్రీ మధు, రాచకుళ్ళ, ఎడిసన్ NJ

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం బ్రిడ్జివాటర్ నగరం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆడిటోరియంలో తెలుగు కళా సమితి వారి 2017 సంక్రాంతి సంబరాలను జనవరి 29 వ తేదీన విజయ వంతంగా నిర్వహించారు. తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ మధు అన్నా మరియు కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి ఆధ్వర్యంలో, యువజన కార్యదర్శి శ్రీమతి రేణు తాడేపల్లి ఈ కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహించారు. ఉదయం పదిగంట లకుకు జ్యోతి ప్రజ్వలనచేసి మొదలైన సంక్రాంతిసంబరాలు సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగి, తెలుగింటి చిన్నారు లు, తెలుగు యువత చేసిన సందడితో ప్రాంగణంలో ఆహ్లాద కరమైన వాతావరణం నెలకొంది. ఈ సంబరాలకు విచ్చేసిన సు మారు మూడు వందల తెలుగు కుటుంబాలను తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం హాస్యరసభరితంగా, సంద ర్భోచిత ఛలోక్తులతో ప్రధాన వ్యాఖ్యాతలు గా తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు శ్రీ మధు అన్నా వ్యవహరిస్తూ, అమెరికాలో పుట్టి పెరిగిన బాలబాలికలతో కూడ చక్కటి తెలుగులో వ్యాఖ్యానం నిర్వ హించారు. అంతేకాకుండా మన సంస్కృతిని గుర్తు చేసే ఏర్పాటు చేసిన గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువులు, హరి దాసు, సోది పాప లాంటి పలు కార్యక్రమాలు పూర్తి సంక్రాంతి వాతావరణాన్ని తీసుకొచ్చాయి. సంప్రదాయ సంగీతం, శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు, తెలుగు చిత్రగీతాలకు యువత చేసిన నృత్యాలు ప్రేక్షకుల హృదయాలను చూరగొన్నాయి. శ్రీ నోరి వేణుగోపాల్, నీలిమ దంపతులు ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు పలువురిని విశేషంగా ఆకట్టుకొంది.

ఈ సారి అతిపెద్ద విశేషం ఏమిటంటే తెలుగు కళా సమితి యువజన బృందం, ఈ సంబరాల్ని నిర్వహించడం.

స్వర్గీయ పద్మవిభూషణ్ శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణకు స్వరనివాళి అర్పించారు. శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారి జీవిత విశేషాలపై ఒక దృశ్య మాలికను ప్రదర్శించారు. సుమారు 25 మంది కళాకారులు బాల మురళీకృష్ణ గారి రాగాలు, పాటలను పాడి ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసారు. తెలుగు కళా సమితి యువజన కార్యదర్శి శ్రీమతి రేణు తాడేపల్లి న్యాయ కత్వాన, దీప్తి గ్రంధి, ఉషా సుంకర, జ్యోతి కామరసు తదితరులు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసారు. ఈ కార్యక్రమాన్ని యువ కార్యకర్తలు ఆదిత్య రాచకుళ్ళ, ధృతి కామరసు, అనిష్ ఆలూరు, శివాని దివాకర్ల, లాస్య జ్యోస్యుల, తారిక ఎల్లావుల, రిషి కామ రసు, ఆకాష్ మాడిశెట్టి తదితరులు విజయవంతం చేసేటందుకు కృషి చేసారు.

ఈ కార్యక్రమ నిర్వహణకై అన్ని ఏర్పాట్లను సక్రమంగా పూర్తి చేసి అనివార్య కారణాలవల్ల వేడుకలకు రాలేకపోయిన తెలు గు కళా సమితి అధ్యక్షులు శ్రీ గురు ఆలంపల్లి సందేశమిస్తూ, తెలు గు కళా సమితి సంక్రాంతి సంబరాలు అంటే యువజనో త్సవాలు అని, ఇక్కడ పుట్టిపెరిగిన పిల్లలకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రాంతీయ యువకళాకారులతో వివిధ కార్యక్రమాలను నిర్వహి స్తామని తెలియచేసారు. తెలుగు కళా సమితి కార్య వర్గ సభ్యులం దరూ అన్ని బాధ్యతలను సంయుక్తంగా నిర్వర్తించి సంక్రాంతి సంబ రాలను విజయవంతం చేసినందుకు శ్రీ గురు ఆలం పల్లి ఆనందం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమాలకు అతిధులుగా విచ్చేసిన తెలుగు కళా సమితి ప్రముఖులు మూర్తి భావరాజు, డా. సత్యవేణీ రావు, రాధ కాశీనాధుని, మరియు ఆనంద్ పాలూరి మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం మరింత ఆనందంగా ఉందని, మనదైన సంస్కృతిని, సంప్రదా యాన్ని పిల్లలకుఅందించడానికి ఇటువంటి వేడుకలు అవసరం అని చెప్పారు. వీరందరూ తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి పోటీలలో విజేతలుగా నిలిచిన బాలబాలికలకు బహుమతు

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

---

**CELEBRATING OUR 100TH ANNIVERSARY**

**WEIDEL REAL ESTATE**

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

లు అందజేశారు. తెలుగు కళా సమితి సామాజిక కార్యదర్శి శ్రీ అమ్ము వెంకట విద్యా సాగర్, సర్వసభ్య కార్యదర్శి సత్య నేమాన మరియు సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి ఇందిర వంగల, ఈ సందర్భంగా బాలబాలికలకు ముగ్గుల పోటి, చిత్రలేఖనం పోటి, పోస్టర్ పోటి, తెలుగు పద్య, వచన పోటీలనూ మరియు పెద్దలకు వంటల పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ పోటీల నిర్వహణ లో శ్రీమతి లతా మాడిశెట్టి, శ్రీమతి పద్మ నేమాన, శ్రీమతి శ్యామల అమ్ము వారికి సహకరించారు. తెలుగు కళా సమితి సభ్యులకు ఈ సంబరాల సమాచారాన్ని ఈమైల్, వెబ్ సైటు ద్వారా ప్రచురించిన ఐటి సర్వీసుల కార్యదర్శి, శ్రీ శ్రీనివాస్ భర్తవరపును కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా అభినందిచారు. ఈ సంబరాల నిర్వహణకై చక్కటి వ్యయప్రణాళిక రచించి నిర్వహించిన కోశాధికారి శ్రీ రంగా మాడిశెట్టి పలువురి ప్రశంసలందుకున్నారు. ఈయన ఈ కార్యక్రమం లో ఫొటొగ్రఫి బాధ్యతలను కూడ నిర్వహించారు.

ఈ సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన సభ్యులకు భోజన ఏర్పాట్లను సామాజిక కార్యదర్శి శ్రీ అమ్ము వెంకట విద్యా సాగర్ గారు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి వీడియో బాధ్యతలను సర్వసభ్య కార్యదర్శి శ్రీ సత్య నేమాన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆడియో ఏర్పాట్లను శ్రీ కుమార్ తాడేపల్లి పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేటందుకు కష్ట పడిన వాలంటీర్స్ మరియు స్పాన్సర్స్ అందరికీ శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. తెలుగు సాంప్రదాయాన్నిపాటిస్తూ అచ్చతెలుగు వంటకాలతో, తెలుగు భాషా-సంస్కృతులకు సంబంధించిన కార్యక్రమాలతో ఆహ్వానితులు ఉల్లాసంగా గడిపారు. చివరిగా చిన్నారులకు భోగి పళ్లు, జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి.

## తైల వర్ణ (వి)చిత్రం

డా. కలశపూడి శ్రీనివాసరావు, న్యూయార్క్

న్యూయార్కు నగరం పొలిమేరలో ఉంది మాఇల్లు. అందువల్ల అర్థ రాత్రి అయినా సరే మా ఆవిడతో పాటు లాంగ్ ఐలెండ్ జ్యుయిష్ మెడికల్ సెంటరు మీదుగా, లేక్‌వీల్ రోడ్డు మీద ఓ రెండు మైళ్ళు అటు ఇటు వాకింగ్‌కు వెళ్ళడానికి వీలవుతుంది. ఆకురాలు కాలం ప్రారంభం అవ్వగానే మారీ మారని ఆకులు వివిధ రంగులు సంతరించుకుంటున్న ఒకానొక రోజు సాయంత్రం తొమ్మిది గంటలకి భోజనం చేసి “వాక్”కి వెళ్ళాం. దార్లో ఉన్న ఓ బస్ స్టాప్ లో ఓ ఆఫ్రో అమెరికన్ (వాళ్ళని నల్లవాడు అని అనకూడదని మా వాడికి స్కూల్లో నేర్పింది వాడు మాకు ఇంట్లో నేర్పేడు) భుజానికో సంచి, చేతిలో ఓ చిన్న పెట్టెతో ఒంటరిగా బస్ కోసం ఎదురు చూస్తున్నాడు. మేం మా వాకింగ్ పూర్తి చేసుకొని వెనక్కి వస్తుంటే మళ్ళీ అక్కడే కనిపించాడు దూరం నుండే.

“ఆఖరి బస్ మిస్సయ్యేడేమో” అంది కరుణ అని పిలవబడే మా ఆవిడ కె. అరుణ. “అంటే అతన్ని ఇప్పుడు మనింటికి తీసుకెళ్ళి ఈ రాత్రి ఉంచాలనా నీ ఉదేశ్యం?” అన్నాను భాషకి అందని భావాల్ని పదాల మధ్య “స్మగ్లింగ్” చేసే మా ఆవిడ తత్వం తెలిసిన నేను.

“వద్దన్నానా?” ఆమె సంక్షిప్త, సాధికారసమాధానం ప్రశ్నగా. “ఇప్పటికే ఇల్లు సత్రం చేసానంటున్నావ్” అని ఆగిపోయాను. “అన్నా అనకపోయినా అయ్యేది అదేగా” అంది నవ్వుతూ. ఇంతలో బస్‌స్టాప్ దగరికి వచ్చాం.

“లాస్ట్‌బస్ మిస్ అయ్యారా?” అని అడిగాను ఇంగ్లీషులో. “లాస్ట్‌బస్ ఎప్పుడు?” అని వచ్చీరాని ఇంగ్లీషులో ఫ్రెంచియాసతో అడిగాడు.

బహుశా పూర్వం ఫ్రెంచి వాళ్ళు పాలించిన ఏ ఆఫ్రికా దేశస్థుడో అయిఉంటాడని అనుకొని మనకొచ్చిన ఫ్రెంచిభాష వెలగ బెట్టడానికి అవకాశం వచ్చిందికదాని మనసులో సంతోషించి ఫ్రెంచిలో సంభాషణ సాగించాం. బస్ స్టాప్‌లో ఉన్న టైమ్-టేబుల్ చూసాను. లాస్టు బస్ వెళిపోయింది. మర్నాడు ఉదయం 5:30 నిమిషాలకు మొదటి బస్ ఉంది. ఇక్కడ టాక్సీ దొరకాలంటే ఫోను

చెయ్యాలి అని చెప్పాను. ఇక్కడనుండి మన్‌హటన్‌లో ఉన్న పోర్టు అథారిటీ బస్ టెర్మినస్, (అంటే పై ఊర్లు వెళ్ళే బస్ స్టేషన్) వెళ్ళా లంటే ఎంతవుతుంది అని అడిగాడు అతను. "సుమారు 50 డాల ర్లు అవుతుంది" అని చెప్పాను. "చాలా ఎక్కువే" అని తట పటాయించాడు .

మా ఆవిడ నేత్రావధానంతోనే "మరెందుకు టైమ్ వేస్టు, పిలువు, రాత్రి మనింట్లో ఉండి ఉదయం బస్సులో వెళ్ళమను" అంది. అడగ్గానే వెంఠనే ఒప్పేసుకొన్నాడు.

కమరూన్ అనే ఆఫ్రికా దేశస్థుడట. విజిటర్‌గా అమెరికా వచ్చాడట. క్వీన్స్ అనబడే మేం ఉండే ప్రాంతంలో ఉన్న స్నేహితు నితో ఉందామని అతని ఎడ్రస్ పట్టుకొని వచ్చాడట. తీరా తన దగ్గర ఉన్న ఎడ్రస్ ప్రకారం వెళితే ఆ ఫ్రెండ్ ఆ ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయి చాలారోజులైందని ఆ ఇంట్లో ఉన్న వాళ్ళు చెప్పారట. అంచేత ఇప్పుడు మెన్‌హటన్ వెళ్ళి అక్కడ నుండి వాషింగ్టన్ (డిసి) అన్న ఊరు వెళ్ళాలిట. ఈ విషయాలు అన్ని చెప్తుండగానే మా ఇల్లు వచ్చేసింది. అతనికో గెస్ట్ బెడ్‌రూమ్ చూపించి పడుకోమన్నాం.

అలా వచ్చి ఆ రాత్రి ఉన్న వ్యక్తి ఉదయం వెళ్ళిపోతూ ఓ తైలవర్ణచిత్రం ఇచ్చాడు మేం చేసిన సహాయానికి కృతజ్ఞతతో. అది మోడ్రన్‌ఆర్టులా ఉంది. దానిని ఆ రాత్రే మా ఇంట్లోనే వేశాడుట. అది మాకర్థం కాకపోయినా ఇచ్చాడు కదా అని "మర్సి" (ఫ్రెంచి లో కృతజ్ఞతని చూపించే పదం) అని చెప్పి, ఆ తైలవర్ణ చిత్రం తీసు కొన్నాను. అతను వెళ్ళిపోయాడు. మేం దాన్ని మా లైబ్రరీ గదిలో ఓ మూల పెట్టి మరిచిపోయాం దాని గురించి.

కొన్ని నెలల తరవాత చాలామంది అమెరికన్‌ల లాగే "స్ప్రింగ్‌క్లీనింగ్" అని ఇంట్లో ఉన్న చెత్త అంతా తీసిపారేసే కార్య క్రమంలో ఈ అర్థం కాని మోడ్రన్ ఆర్టుని ఏం చెయ్యాలి అని ఒక చిన్న చర్చ జరిగింది మా డైనింగ్ టేబుల్ దగ్గర. మోడ్రన్ ఆర్ట్ ఫం కమరూన్ ఫర్ సేల్ అని "పెన్నిసేవర్" లో ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఇస్తే అన్న మా అబ్బాయి సలహా అమలుపరిచాం. ఓ ఆదివారం అంద రిని రమ్మని చెప్పాం. వచ్చిన వారి కారు మోడల్ బట్టి, వారు తైలవర్ణ చిత్రం చూసిన తీరుబట్టి, దాన్ని చూడ్డానికి వారు వెచ్చిం చిన కాలాన్ని బట్టి మా అమ్మాయి ఆ తైల వర్ణ చిత్రం ధర అతి జాగ్రత్తగా పెంచుకొంటూ పోయింది. సాయంత్రం ఐదు అయ్యింది.

"ఎంతో కొంతకి అమ్మేయవే, ఇక బయట పార్టీకి వెళ్ళాలి" అని గట్టిగా చెప్పాను. కారుచవకగా అమ్మేస్తున్నానని చెప్తూ ఖరీదైన కారులో వచ్చిన ఒకాయనకి వెయ్యి డాలర్లకి అమ్మేసింది. అతను చెక్కిచ్చి చిత్రం తీసుకొని వెళ్ళిపోయాడు.

తల్లి, "పుత్రిక పుట్టంగ కాదు, ఆ పుత్రిక .." అని పుత్రికోత్సాహాన్ని ప్రదర్శించితే ఆ చెక్ ఎన్‌కేష్ అయి డబ్బురానీ అని కొట్టిపారేశాను.

నిజంగానే ఆ వెయ్యి డాలర్లు చెక్ ఎన్‌కాష్ అ య్యింది అని తెలియగానే ముందు ఆశ్చర్యపోయాను తర్వాత అయ్యో ఆ చిత్రకారుని చిరునామా తీసుకోలేదే అని బాధపడ్డాను.

"నల్లవాళ్ళని చూస్తే భయం అనే వాళ్ళకి, ప్రక్కవాడికి సహాయం చేస్తే ప్రిస్టేజ్ పోతుందనుకొనే వాళ్ళకి ఈ కథ చెప్పు. దాని వల్ల ఏ ఒక్కరిలోనైనా, ఎంతో కొంతైనా నల్లవాళ్ళ మీద మంచి అభిప్రాయం వస్తే, అటు వెయ్యి డాలర్లు ఉత్తినే వచ్చాయే అన్న బాధ ఉండదంది మా ఆవిడ.

అందుచేత ఈ కథ వేసుకొన్నవారికి, చదివినవారికి, చదివివినిపించిన వారికి, విన్నవారికి, విని మరొకరికి చెప్పిన వారి కి, స్వంత తైలం (కాలం గట్రా) కొంత పోయినా ఏదైనా ఓ మంచి విచిత్రం జరుగుతుంది!

(1999లో న్యూయార్క్ టైమ్స్ న్యూస్ పేపర్‌లో మెట్రొ సెక్షన్‌లో మొదటిపేజీలో వచ్చిన వార్త ఆధారంగా వ్రాసినది.)

## శ్రీరామకృష్ణ మఠం -నా అనుభూతి

**శ్రీమతి మనోహర బోగ, న్యూ జెర్సీ**

శ్రీరామకృష్ణ మఠం దర్శించుకోవటం మనసుకి చాల ఆహ్లాదాన్ని కలిగించే విషయం.హైదరాబాదు దోమలగూడలో పది ఎకరాలలో నిర్మించిన సువిశాల ప్రాంగణం ఇది.సేవా దృక్పధానికి నిలువెత్తు నిదర్శనముగా, సృజనాత్మతకి అద్దం పడుతూ భారతీయతని,

విలువల్ని ప్రభోదించే సంప్రదాయవిద్య తో కూడిన చిత్రలేఖనం, మెడిటేషన్ ఇంకా తదితర అంశాలు ఈనాటి యువతరానికి పరిచ యం చేసే విధముగా తక్కువ ఫీజుతో ఎక్కువ ప్రమాణాలతొ ఎన్నో కోర్సులని ప్రవేశపెట్టి ఆచరణాత్మకముగా మంచి ఫలితాల్ని సాధిస్తూ అందరి మన్ననలు పొందుతూ పటిష్టవంతమై, ప్రతిభా వంతమై జ్ఞానజ్యోతులువెలిగిస్తూ హైదరాబాదుకే వన్నె తెచ్చిన మఠాలలొ ప్రసిద్దమైనదిగా నిలపదగినది శ్రీరామకృష్ణ మఠం.

వీరి సేవలలో ప్రముఖముగా కొనియాడదగినది అన్న దానం మహా గొప్ప కార్యక్రమం. అన్నదానం అనే పదానికి పూర్తి సార్ధకృత కల్పిస్తూ అకలితో అలమటించే వాళ్ళని, బిక్షాటన చేసుకునే వారికీ అనునిత్యం మూడు వందల మందికి మందికి నిర్విరామంగా మంచి భోజనాన్ని అందించటమే కాకుండా, శుచి–శుభ్రత అనే ప్రమాణాన్ని పాటిస్తూ “అన్నదాతా సుఖీభవ” అంటూ ఆదర్శప్రాయమయిన రామకృష్ణుడి తత్వాన్ని ప్రపంచ నలుమూల లా చాటి చెబుతుంది. అందుకే ఇక్కడికి విచ్చేసేవారిలొ ఎక్కువ మంది విదేశీయులే. వీరు మఠం దైనందిన కార్యక్రమాలకి ఎంతగా నో ముగ్దులై వారి వంతు ఆర్ధిక సాహాయం అందిస్తూ సంస్థ నిర్వహణలొ తోడ్పడుతున్నారు.

శ్రీరామకృష్ణ మఠంలో గ్రంధాలయం, విషయ సమాచా రాన్ని అందించే సౌలభ్యత కల్పిస్తు ఎన్నో రకాల పుస్తకాల్ని ఇందు లొ పొందుపరిచింది. రామకృష్ణుని ప్రబొధాలతొ పాటు, శ్రీమతి శారదాంబ ఔన్నత్యం చాటి చెప్పే పుస్తకాలు, వివేకానందుని బోధన సారాంశ ములతో కూడిన ఎన్నొ గ్రంధాలు లభ్యం కా వటం సందర్శకులకు గొప్ప వరం. సందర్శన నిమిత్తం విచ్చేసే ప్రతి ఒక్కరకి ఎదో ఒక రకమైన అనుభూతిని కల్గించటమే కాకుం డా జ్ఞానమనే ఆధ్యాత్మిక ప్రబోధాలతో బయటకి రావల్సిందే. మఠా న్ని సందర్శించిన తర్వత నాకు కలిగిన అనుభూతి, “భగవంతుడి రూపాన్ని సందర్చించుకోవటానికి, భగవంతుడ్ని ప్రత్యక్షముగా చూడటానికి మధ్యన చాల సహపత్యం ఉంది.”

మనం గుడికి వెళ్లినపుడు ఎలాంటి అనుభూతి కలుగు తుంది? కేవలం దేవుడి రూపం ఇలా ఉంటుంది అనుకొని సంతృప్తి పడి బయటకి వస్తున్నాం. కానీ, దేవుడు ఇలానే ఉంటారు అనే దృఢమైన నమ్మకాన్ని బలపరిచే అసలు దేవుడు మనకు ఎప్పటికి దర్శనమివ్వడు.

మరి దేవుడ్ని చూడటం ఎలా?

గుడిలొ దేవుడు అనేది నమ్మకం. ఐతే గుడి బయట బాధతొ ఉన్నవారికి నువ్వు చిన్న సహాయం చేసినా నేను నీకు కనిపిస్తా! అంటాడు దేవుడు. దాని సారాంశము, ఏ రూపాన్ని లోప ల చుస్తున్నావో ఆ రూపాన్ని నిజం చేసే అవకాశం నేను కల్పిస్తు న్నా! ఉపయోగిం చుకో అంటాడు దేవుడు. ఆ తత్వాన్ని అర్ధం చేసు కుంటే చాలు!! అందుకేగా? మానవ సేవే మాధవ సేవ అంటారు.

ఇప్పటికీ భారత దేశం లో ఎంతమంది ఆకలితో అలమ టిస్తున్నారూ? రోడ్ల పక్కన, గుళ్ళ పక్కన బిక్షాటన చేసే వాళ్ళు తక్కువ ఏమీ కాదు. కానీ ఇలాంటి వారికి రోజు అన్నం పెట్టి ఆకలి తీర్చే ఆలొచన ఎంత మందికి కలుగుతుంది? నిధులు దుర్విని యోగం చేసే సంస్థలున్న ఈ రోజుల్లో, శ్రీరామకృష్ణ మఠం సక్రమ మార్గంలో సద్వినియోగం చేస్తూ అన్నార్తులను ఆదుకోవటం గమనార్హం.

అందుకే నాకు ఇక్కడ అన్నదానం చేస్తే, చేసే పనికి సార్ధకృత కలుగుతుంది అనిపించింది. నేను చేసింది చాలా చిన్న సహాయం ఐనా వాళ్ళ కళ్ళల్లో కనిపించిన కృతజ్ఞతా భావంలో నాకు "భగవంతుడు" కనిపించాడు.

## వివాహితుడు

అతను ఒ ఫాక్టరీ కొనుగోలు చేసాడు. అందులో వుద్యోగం చేసేందుకు వివాహితులయిన పురుషులే కావాలని ప్రకటించాడు.

"అదేంటది? పెళ్ళయిన మగాళ్ళ ప్రత్యేకత ఏమిటి?" అని అడిగారు స్నేహితులు.

"ప్రత్యేకత ఏమిటి అంటే ... పెళ్ళయిన మగాళ్ళు అన్నిట్లోనూ వినయంతో ఓర్పుతో వుంటారు ..." అన్నాడతను.

## సన్నిపాతం

శ్రీమతి పాలపర్తి ఇంద్రాణి

ఇంతింత
కళ్ళతో
మెత్తని బొమ్మలన్నీ
దిగాలుగా
చూసేయి
పాప వంక.
ఆఆఅని
మూలుగుతూ
అటూ ఇటూ
దొర్లితే
బుల్లి చేయి

తగిలి
బొమ్మేదో
గొణగొణలాడింది.
సగం
కళ్ళు తెరిచి
పాలు ఒలీ
సారీ అమ్మా!
కలవరించింది
పాప.
అపుడెపుడో
పాలు ఒలికితే

దెయ్యంలా
ఊగిపోయిన అమ్మ
ముదుచుకు పోయింది.
అప్పుడు
ఎత్తబోయిన చేయి
ఇప్పుడు
నెప్పి పుడుతోంది.

మేఘాలు ఒరుసుకు
గర్జిస్తున్నాయి
ఎక్కడో
వేడెక్కిన చేతులు

ఉలికి పడి
అమ్మ మెడని చుట్టి
అమ్మని తిరిగి
అమ్మను చేసేయి
రాత్రంతా
వర్షపు చినుకులు
ప్రవాహమై
పల్లానికి చేరుతూ
ఉన్నాయి
ఇంటి బయట.

## పుష్ప ప్రవాళం

డా .వైదేహి శశిధర్

ఆకులు రాల్చేసిన
అనాచ్ఛాదిత బాహువులపై
చలి కంబళ్ళు కప్పుకున్న చెట్ల
మధ్యలోంచి ఎర్రగా నవ్వుతుంది
ఆకాశాన్ని ఒక్కసారిగా

వెలగపండులా మింగేసిన
కరి మబ్బుల వెనుకనుంచి
అస్పష్టం గా మెరిసిన సూర్యకిరణం
బూడిద రాసిలో మెరిసే
ఏకాకి నిప్పు కణికలా

అవరోధాల పిడుగుదెబ్బలకు
శిధిలమైన ఆకాంక్షల క్రింద
తళుక్కు మన్న చిన్ని ఆశ
ఈ కఠిన శిశిరం లో
పూసిన పుష్ప ప్రవాళం .









# అదిగో పులి

శ్రీనివాస ఫణి కుమార్ డొక్కా

"మీరెన్ని చెప్పండి..అతనలా నిర్ణయించుకోవడానికి సరైన కారణం కనపడదుగాక కనపడదు. మతి మతిలో వున్నవాడెవడూ దీన్ని ఎంతమాత్రమూ సమర్థించలేడు. ఎంతమందికిలేవు కష్టాలు? 'నా' అనే దిక్కులేక, పూటకి గతిలేక, ముద్దకోసం ముష్టెత్తుకుంటున్న వాళ్ళు లేరూ?"

"మరే..దిక్కుమాలిన పిల్లలు వదిలేసి పోతే, ఇంటింటా పాచిపని చేసుకుని బతుకుతున్న పార్వతమ్మని చూడండి. బతక టంలేదూ?"

"రోడ్డు మీద బొగ్గుతో బొమ్మలు గీసుకునే సుదర్శనాచారి కన్నానా? వాళ్ళ కష్టాల ముందు అతనివే పాటి?"

"ఏవిటో, మనుషులోపట్టాన అర్థం కారు. మనిషన్న మాటేవిటీ, అసలీ సృష్టే అల్లా తగలడింది కామోసును. అంతా తెలిసినట్టే ఉంటుంది. తీరా కాస్త తరచి చూస్తే ..ఏదీ.. ఉత్తదే, మొదలెట్టిన చోటుకే వస్తాం, గానుగెద్దులా."

"అయినా ఏమోలెండి, ఆ మహాతల్లి ఎంతల్లా ప్రాణం విసిగించేసిందో మరి. ఏళ్ళొచ్చినా, మనసు తెలుసుకుని మసలడం తెలిసిందికాదేమో మరి. చెట్టంత కొడుకున్నాడు, వాడే తిరుగుళ్ళు తిరుగుతున్నాడో, సూర్యుణ్ణి చూడకూడదని నియమం కాబోలు. రాత్రవంగానే పోతాడు, పెంటలదొరలా టకప్పూ వాడూను. మళ్ళా పాల పాకెట్లొచ్చే వేళకి చేరుతాడు కొంపకి. ఎంతటి తండ్రైనా మరి తలెత్తుకు తిరగ్గలడా నలుగుర్లోనూ?"

"ఇహ ఆ కూతురుంది, భూమ్మీద నడవదు. కాస్త కన్నూ, ముక్కూ తీరుగా వుంటాయేమో..ఆ మాత్రం చావన చాయకే అంత గా అల్లల్లాడిపోవాలా? పూసలమ్మలా సంకలో బేగ్గూ, గుర్రాలు తోలేవాళ్ళలా మేజోళ్ళూ, టక్కూ టిక్కూమంటూ ఆ నడక, అబ్బో.. పట్టలేం. అందరూ చేసేది ఆ బోడి వుజ్జోగాలేగా, ఏంచూసుకునో ఈ ఫోజులూ, బడాయీ. బహుశా తండ్రిమాట ఖాతరు చెయ్యలేదే మో. ఏ ఏబ్రాసిగాడితోనో ప్రేమలో పడిందేమో.అయినా కన్న తండ్రి గదుటండీ..ఆ విశ్వాసవన్నా వుండ ద్దూ.." "కర్ణుడి చావుకి కారణాలనేకవనీ..పాపం అన్నీ కలిసొ చ్చుంటాయి అతనికి. గయ్యాళి పెళ్ళాం, కొరగాని కొడుకు, చెప్పు చేతల్లో లేని కూతురు."

"వాళ్ళకి అతని మాటంటే వెంటుకా బరాబరీ అయిపోయుంటుంది. ఇంటిలోనిపోరు ఇంతింత కాదయా అని వూరికే అన్నాడా వేమన్న? "

"ఇంకా ఎనిమిదేళ్ళ సర్వీసుందిట. వాలంటరీ తీసుకుని ఏ కాశీకో పోయినా బాగుండును. అయినా కాశీ నిండా ఇల్లాంటి వాళ్ళేట. అక్కడ ఇతన్నీ నన్నూ చూసే వాళ్ళెవరు? కోటిలింగాల్లో బోడిలింగం."

"ఈ మాటలకేంగానీ, వెయ్యి చెప్పండి, లక్ష చెప్పండి, బలవన్మరణం మహా పాపం. అయినా చావాలనుకున్న వాణ్ణి ఆప డం బ్రహ్మ తరవటండీ? ఆ చచ్చేదేదో ఊరవతలగా ఏ రైలు కట్టమీదో.. అయిపోయుంటే, పోనీ అని ఓ ఏడుపేడ్చి ఊరుకో వచ్చు. ఏ కౌశికలోనో దూకినా పోయుండేది వెధవ ప్రాణం. ఇదేవిటిదీ? పట్టపగలు, సెలవు వేళ, అందరూ ఇళ్ళల్లో ఉండగా, అన్నంలో విషంమాత్తర్లు కలుపుకుతిని, ఆనక మరచెంబుడు మంచినీళ్ళు తాగడవా? ఇదిటండీ నిర్వాకం? ఎంత న్యూసెన్సు? మీరు చెప్పండి, నే చెప్పిన ముక్కలో న్యాయవుందా? లేదా?.."

"ఏదో..మన మందుల షాపు రామారావు గారు పెద్ద మనిషి గాబట్టి, మనకి ముందుగా హెచ్చరిక చేసారు కాబట్టి తెలి సిందిగానీ, లేకపోతే ?"

"రానీ, వస్తాడుగా ఇవాళ ఆ విషం మాత్తర్ల కోసం, ఆ పెట్టే చీవాట్లు నాలుగూ కాస్త గెట్టిగా పెట్టి మన ధర్మం మనం నిర్వర్తిద్దాం, ఆనక అతనిష్టం."

"శుక్కురారం రాత్రి కొట్టుకట్టేసే వేళకొచ్చి, సైనైడు మాత్ర లు కావాలని అడుగుతాడూ? అదీ నిబ్బరంగా? కాస్త లోకం చూసి, తలపండిన మనిషి గాబట్టి రామారావు గారు తేరుకుని – "ఇవ్వాళ లేవు, ఆదివారానికి తెప్పిస్తా" నని పంపించేసారు. ఇదిగో ఆది వారం రానే వచ్చింది. అపరాహ్ణమౌతోంది. షాపు తెరిచే వేళవు

తోంది. రండి అందరం షాపు దగ్గర కాపేద్దాం." షాపు దగ్గర కోలనీ వాళ్ళంతా పోగయ్యారు.

అతను స్నానం, పూజ పూర్తిచేసుకుని, సివిల్ డ్రెస్సిప్పేసి, పేంటూ షర్టూ తొడిగాడు. "అమ్మలూ, టైమెంతయ్యిందే?" అడిగాడు. సమాధానం రాలేదు. వెళ్ళి చూసాడు, ఫోనులో వుంది, "బావ ఫోను" అంది రహస్యంగా. "ఓసినీ ఫోను బంగారం కానూ, పెళ్ళికింక నెలన్నా లేదే. నా మాట విని వాణ్ణి విమానవెక్కి వచ్చెయ్యమను, ఫోనుకి తగలేసే కన్నా అదే నయం" అని నవ్వుకుంటూ వంటింట్లో కెళ్ళాడు.

ఓ చేత్తో సీవెండి చట్రంతో మూకుట్లో కాజా ముక్కలు వేయిస్తూ, మరో చేత్తో ఇనపట్లకాడతో ఇత్తడి గిన్నెలో బెల్లప్పాకం పదును చూస్తోంది ఇల్లాలు. "ఎందుకొచ్చిన శ్రమే. నీకు బెల్లం కాజాలు చెయ్యడానికి ఐదు గంటలు పడుతుంది, ఆ బడుద్ధాయి ఐదు నిమిషాల్లో ఊదేస్తాడు, హాయిగా పది రూపాయిలు పడేస్తే పటేల్ షాపు వాడిస్తాడుగా స్వీట్లు.." అన్నాడు నవ్వుతూ.

"పాపవండీ, వెర్రి నాగన్న, రాత్రల్లా పనిచేసొస్తాడా, ఇవ్వాళొక్కపూట కదా వాడికి కాస్తంత తీరిక. ఏదో వాడికిష్టవైంది చేసి పెడితే అదో తృప్తి. అయినా ఇవి మీకూ ఇష్టవేగా.."

"నువ్విలాగే వాడికి మప్పితే, రేపు ఆ వచ్చే పిల్ల నిన్నూ నన్నూ తిట్టుకుంటుంది, ఛస్తుందది చెయ్యలేక" అన్నాడు నవ్వుతూ. "ఆలూ లేదు, చూలూ లేదనీ, వున్న కొడుకు మీద లేదు గానీ, రాబోయే కోడలిమీదట ప్రేమ..చాలా బావుందండీ" అంది నవ్వాపుకుంటూ. "అవును మరి, అమ్మలు వెళ్ళిపోతే, ఆ వచ్చే పిల్లే మనకి అమ్మలు.." అంటూ, "వాడి రూములో అలికిడౌతోంది, బడుద్ధాయి లేచినట్టున్నాడు, వాడికేవిటి కావాలో చూడు.." అంటూ బయటికొచ్చి చెప్పులేసుకుని షాపుకి బయల్దేరాడు.

షాపు దగ్గర కోలనీ పెద్దమనుషులంతా గుమిగూడి వున్నారు. ఎవరికీ నోరు తెరిచి అడిగే ధైర్యం లేదు. అంతా కిక్కురుమనకుండా అతనికేసే చూస్తున్నారు. అతనివేవీ పట్టించుకోవటం లేదు. ఏదో పాట పాడుకుంటూ వస్తున్నాడు "ఎంతకాలమొ కదా ఈ దేహ ధారణము చింతా పరంపరల చిక్కుబడ వలసే ..."

అతను దగ్గరకొచ్చే కొద్దీ అందరిలోనూ ఒకటే ఆతృత, ఆదుర్దా. అతను రానే వచ్చేసాడు.

"రామారావుగారూ, నేను చెప్పిన మాత్రలు తెప్పించారా, యీ సైనస్ కొంచెం మరీ ఇబ్బంది పెడుతోందండీ, వెధవది, ఉండుండి వచ్చేస్తాయి తుమ్ములూ, ముక్కు దిబ్బడా, కొంచెం స్ట్రాంగు మాత్రలే ఇవ్వండి...."

"మీరు మొన్న అడిగినవి సై..న..స్.. కి మాత్రలా?" బిక్కచచ్చిపోతూ అడిగారు రామారావు గారు.

"కాకపోతే సైనైడు మాత్రలా?" నవ్వుతూ అడిగాడు అతను మారు మాట్లాడకుండా కొన్ని మాత్తర్లు తీసిచ్చారు రామా రావు గారు. తీసుకుని డబ్బిచ్చి వెళ్ళిపోయాడతను.

ఇహ ఆ రోజుకి షాపు మూసేసి వెళ్ళిపోయారు చెవిటి రామారావు గారు, కారణాలడిగి నన్నిబ్బందిపెట్టడం తమలాంటి పెద్దమనుషులకి భావ్యం కాదు !!

(రచయితకి ధన్యవాదాలతో)







... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

Telugu Fine Arts Society (TFAS)
c/o Satya Nemana
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*******************************************************************************************


Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*